

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

మహబూబ్‌నగర్

సోమవారం | అక్టోబర్ 30,2023 | www.navatelangana.com

పాలస్తీనపైన దాడులు ఆపాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి వీవీ నరసింహ
- గాజా ప్రాంతంలో వేలాది భవనాలు నేలమట్టం
- బస్టాండ్ నందు సీఐటీయూ కార్మిక సంఘం, ఐద్వా మహిళ సంఘం ఆధ్వర్యంలో నిరసన
- ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాలు సంఘీభావం తెలుపుతున్నా వైనం

▸ వివరాలు 8లో ...



రాగజీనగరం చెరువును సుందరీకరణ చేస్తాం

- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి
- జిల్లా కేంద్రంలోని 12వ వార్డులో ప్రచారం
- మురుగునీటిని ట్రీట్మెంట్ ప్లాంట్ చేయడంతో నీరు శుద్ధజలం
- కొత్త షాపింగ్ మాల్స్ రావడం వల్ల ఉపాధి అవకాశాలు

▸ వివరాలు సీఎస్‌లో పెజీల్లో...



బీజేపీ ఎజెండా గుడి గోపురం కాదు...
కులమతాల గొడవలు

- ఎన్నికల ప్రచారంలో మంత్రి వి శ్రీనివాస్ గౌడ్



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

బీజేపీ ఎజెండా గుడి గోపురం కాదు... కుల మతాల గొడవలని , రైతు బంధు, దళిత బంధు, బీసీ బంధు సహా అనేక సం క్షేమ పథకాలను ఎన్నికల సంఘానికి ఫిర్యా దు చేసి ఆపుతున్న కాంగ్రెస్ నాయకులను తరిమికొట్టాలని, వారికి ఓటేస్తే కర్ణాటకలో మాదిరిగా కరెంటు ఉండదని రాష్ట్ర మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఇక బీజేపీ ఎజెండా గుడి గోపురం కాదని, కుల మతాల గొడవలు రాజేష్ ఓట్లు కొల్లగొట్టుకోవడమే వారి నైజం అని ఆయన తీవ్రంగా విమర్శించారు. మరోవైపు గత పదేళ్లుగా ప్రతి ఇంటికి సీఎం కేసీఆర్ సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. మహబూబ్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని దొడ్డలోనిపల్లి, తిమ్మసానిపల్లిలో మంత్రి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఆయనకు స్థానికులు ఘన స్వాగతం పలికారు. మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి మంత్రికి మంగళ హారతులిచ్చి ఆహ్వానించారు. పిల్లలమర్రి రోడ్డు సమీపంలో ఓపెన్ టాప్ వాహనం ఎక్కి మంత్రి ప్రసంగించారు. ప్రతి ఇంటికి సీఎం కేసీఆర్ అందించిన ఏదో ఒక పథకం ద్వారా సహాయమందుతోందని... భవిష్యత్తులో కెసిఆర్ భరోసా ద్వారా సంక్షేమ కార్యక్రమాలను మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకుపోతామని తెలిపారు. రైతు బంధు ద్వారా ఎకరానికి రూ.16 వేలు, దివ్యాంగులు, ఆసరా పింఛన్ పెంపు, అన్నపూర్ణ ద్వారా సన్నబియ్యం, సౌభాగ్యలక్ష్మి ద్వారా మహిళలకు రూ.3 వేలు జీవన భృతి, అసైన్డ్ భూములపై హక్కులు, జాబ్ క్యాలెండర్, రూ.400కే గ్యాస్ సిలిండర్ వంటి అంశాలను కేసీఆర్ భరోసా పేరిట ప్రజలకు వివరిస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి 11 పర్యాయాలు అవకాశం ఇస్తే రాష్ట్రాన్ని ఆగం చేశారని, కష్టపడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని గద్దల పాలు చేయొద్దని ఆయన అన్నారు.

కాంగ్రెస్‌లో అసమ్మతి సెగలు

- టీఆర్ఎస్‌లోకి నాగం... తటస్థంగా జగదీశ్వర్
- వనపర్తి జడ్చర్ల గద్వాల లోనూ అదే పరిస్థితి
- అసమ్మతి సద్దుమనగకపోతే కాంగ్రెస్ కు గడ్డు కాలం
- టికెట్ రాకపోవడంతో అసంతృప్తుల చిటపటలు
- కాంగ్రెస్ నాయకులు ఆందోళనలు





కాంగ్రెస్ దూకుడుకు సీనియర్ నాయకులు కళ్లెం వేస్తున్నారు. వివిధ రకాల సర్వేల ప్రకారం ప్రజా ఆమోదం కలిగిన వ్యక్తులకే టికెట్లు కేటాయిస్తున్నామని కాంగ్రెస్ అధిష్టానం ఎంత వాదించినా సీనియర్ల దూకుడుకు అడ్డుకట్ట వేయలేకపోతున్నారు.మొదటి రెండో లిస్టులలో అభ్యర్థిత్వం ఖరారు కానీ నాయకులు కొంతమంది రెబల్ గా పోటీ చేయాలనే ఆలోచనలో ఉండగా మరికొంతమంది ఇతర పార్టీలో చేరి కాంగ్రెస్ అభ్యర్థులను ఓడించాలన్న కసితో ఉన్నారు.మాజీ మంత్రి నాగం జనార్దన్ రెడ్డి, సీనియర్ నాయకులు ఎర్ర శేఖర్ ,చింతలపల్లి జగదీశ్వర్ రావు లలో వైఖరి మారకపోతే కాంగ్రెస్ గడ్డు పరిస్థితి ఎదుర్కొనే అవకాశాలు ఉన్నాయని తెలిపారు.దీంతో కాంగ్రెస్ శ్రేణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

నవ తెలంగాణ -
మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

▸ వివరాలు 2 లో...



అబద్ధాలు చెప్పాల్సిన పని లేదు :ఎమ్మెల్యే



నర్వ: రాష్ట్ర ప్రజలకు బీఆర్ఎస్ పార్టీ నేతలు అబద్ధాలు చెప్పాల్సిన అవసరం లేదని, తెల ంగాణ ప్రభుత్వం ప్రతి ఇంటికి అంద జేస్తున్న మా పథకాలు అభివృద్ధి నీ గురించి ప్రజలకు అర్థమయ్యే రీతిలో వివరిం చాలని తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ ఆంజనేయులు గౌడ్, మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. ఆదివారం నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం నర్వ మండల పరిధిలోని పెద్ద కడుమూర్ గ్రామంలో మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రజా ఆశీర్వాద సభలో వారు మాట్లాడుతూ ప్రతి పక్ష నాయకుల అమలు కాని హామీలు వాల్ల పార్టీ లు బీజేపీ,కాంగ్రెస్ పాలిస్తున్న రాష్ట్రాల్లో అమల్లో ఉన్నాయా యని ఓట్లు కోసం అడగడానికి వచ్చిన వారిని నిలదీయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షురాలు చిట్టెం సుచరిత రెడ్డి మండల ఎంపీపీ కే జయరాములు,జడ్పిటిసి గవిని జ్యోతి ,వైస్ ఎంపీపీ వీణావతి,బిఆర్ఎస్ మండల అద్యక్షులు మహేశ్వర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,వైస్ చైర్మన్ ఎం లక్ష్మణ్ మండల రైతు సమ న్వయ సమితి అధ్యక్షులు మండ్ల చిన్నయ్య, న్యాయకులు కిరణ్ ప్రకాష్ రెడ్డి,ఆయా గ్రామాల సర్పంచులు ఉప సర్పంచ్ లు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ మండల నాయకులు,,గ్రామ అధ్యక్షులు పాల్గొన్నారు.

జూపల్లి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని కల్వకోల్ గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్, కో ఆప్షన్ నెంబర్ వెంకటస్వామి, వార్డు సభ్యులు కర్తల ఆనంద్ తో పాటుగా 40 మంది బీఆర్ఎస్ నాయకులు గాంధీభవన్‌లో మాజీ మంత్రి జూపల్లి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో శనివారం రాత్రి చేరారు. వీరిని మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు కాంగ్రెస్ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దకొత్తపల్లి మండలంలో ఈ సారి జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మండలం మొత్తం క్లీన్ స్వీప్ చేస్తుందన్నారు. కొల్లాపూర్ నియోజక వర్గంలో ఉన్న అన్ని మండలాల కంటే పెద్దకొత్తపల్లి మండలం నుంచి కాంగ్రెస్ పార్టీకి భారీ మెజార్టీ ఇస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అన్ని మండలాల ప్రజలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో పెద్ద కొత్తపల్లి మండల ఎంపిపి సూర్య ప్రతాప్ గౌడ్, జెడ్పీటీసీ మేకల గౌరమ్మ చంద్రయ్య ,సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాస్ యాదవ్. ,దండు నరసింహ, కల్వ కొల్‌గ్రామ ప్రస్తుత, మాజీ ప్రజా ప్రతినిధులు, మండల, గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

c m y k

కాంగ్రెస్‌లో అసమ్మతి సెగలు

(మొదటి పేజీ తరువాయి)

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ప్రభుత్వ వ్యతిరేకత బలంగా ఉంది. వ్యతిరేక ఓట్లు చీలకపోతే కాంగ్రెస్ కు మంచి విజయా అవకాశాలున్నాయి. అయితే సర్వేల పేరుతో జరిగిన సీట్ల కేటాయింపుల్లో కాంగ్రెస్ నాయకులకు చోటు దక్కలేదు. పార్టీని నిలబెట్టిన సీనియర్లకు అవకాశం ఇవ్వకపోతే రెబల్ గానైనా పోటీ చేసి కాంగ్రెస్ నాయకులను ఓడిస్తామని హెచ్చరిస్తున్నారు. ప్రధానంగా మాజీ మంత్రి నాగం జనార్దన్ రెడ్డి, నాగర్ కర్నూల్ టికెట్ ఆశించారు. ఆరుసార్లు ఎమ్మెల్యేగా మంత్రిగా బాధ్యతలు నిర్వహించి ఈ ప్రాంతంలో మంచి పేరు సంపాదించారు ఆయన. గత ఐదు సంవత్సరాలుగా నాగర్ కర్నూల్ లో కాంగ్రెస్ కార్యకర్తలను నిలబెట్టి పార్టీ బలోపేతం చేయడంలో ఈయన కీలక పాత్ర పోషించారు. ముఖ్యంగా పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల విషయంలో జరిగిన అవినీతిపై ఆయన కోర్టుకెళ్లారు. అయితే వయసు రిత్యా నాగం జనార్దన్ రెడ్డికి అవకాశం ఇస్తే ఓడిపోతామని సర్వేల ద్వారా తెలియడంతో మొదటి లిస్టులోనే నాగర్ కర్నూల్ ను ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్ రెడ్డి కుమారుడు రాజేష్ రెడ్డికి అవకాశం ఇచ్చారు. దీంతో ఆయన అగ్గిలం మీద గుగ్గిలం అవుతున్నారు.మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గం నుండి బీసీ సామాజిక వర్గానికి చెందిన మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ టికెట్ ఆశించారు. ఈ ప్రాంతంలో బీసీలు అత్యధికంగా ఉన్నారు. ముదిరాజ్ సామాజిక వర్గం బలంగా ఉంటుంది. ఈ ప్రాంతంలో మంచిపట్టున్న శేఖర్‌ను కాకుండా రెడ్డి సామాజిక వర్గానికి చెందిన అనిరుద్ రెడ్డికి అవకాశం కల్పించారు. దీంతో ఎర్రశేఖర్ రెబల్‌గా పోటీలో ఉంటానని హెచ్చరిస్తున్నారు. ఆయన అనుయాయులతో ఇప్పటికే రెండు దఫాలుగా సమావేశాలు నిర్వహించి నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇక కొల్లాపూర్ నియోజకవర్గంలో చింతలపల్లి జగదీశ్వరరావు మొదటి నుండి టికెట్ ని ఆశించారు. ఇక్కడి మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావుకు అవకాశం ఇచ్చారు. నాలుగు సంవత్సరాలుగా పార్టీని నిలబెట్టి ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేసిన చింతలపల్లి జగదీశ్వరరావుకు టికెట్ నిరాకరించారు. దీంతో ఆయన ఫార్వర్డ్ బ్లాక్ పార్టీలోకి వెళుతున్నట్లు ప్రకటించారు. బిఫాం కూడా అందిందని ప్రచారం చేసుకున్నాడు. తర్వాత మాజీ ఎంపీ మల్లు రవి రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జి మాణిక్ ఠాగూర్ చర్చలతో ఆయన తన నిర్ణయం మార్చుకున్నప్పటికీ కాంగ్రెస్‌కు సహకరిస్తారన్న నమ్మకం లేదు. వనపర్తి లో సైతం మాజీ మంత్రి చిన్నారెడ్డికి అవకాశం కల్పించారు. అయితే చిన్నారెడ్డి కి ఈ ప్రాంతంలో క్యాడర్ తగ్గింది. పెద్దమందడి ఎంపీపీ మెగా రెడ్డి టికెట్ ఆశించి భగపడ్డారు. ఇతనికి టికెట్ రాకపోవడంతో చిన్నారెడ్డికి సహకరిస్తారనే నమ్మకం లేదు. దీంతో బిఆర్ఎస్ విజయం నల్లేరు మీద నడకే. మహబూబ్నగర్ నియోజకవర్గం నుండి మాజీ డిసిసి అధ్యక్షులు అబెదుల కోత్వాల్ బీసీ సామాజిక వర్గానికి చెందిన సీనియర్ నాయకులు ముదిరాజ్ సంజీవ్ లు పోటీపడ్డారు. అయితే ఇక్కడి నుంచి మాజీ ఎమ్మెల్యే యేన్నం శ్రీనివాసరెడ్డికి అవకాశం కల్పించారు. స్థానికేతరుడు అయిన

యన్నేం శ్రీనివాస్ రెడ్డికి స్థానికులు కోత్వాల్ సంజీవరెడ్డి ఎన్ పీ వెంకటేష్ ఏ మేరకు సహకరిస్తారో చూడాలి.ఇక మక్తల్‌లో వాకిట శ్రీహరి నారాయణ పేటలో శివకుమార్ రెడ్డికి కాదని చిట్టెం రెడ్డి కి ఇచ్చారు. ఇక్కడ శివకుమార్ రెడ్డి ఏ మేరకు సహకరిస్తాడో తెలవదు. గద్వాలలో పటేల్ ప్రభాకర్ రెడ్డిని కాదని సరితా తిరుపతయ్యకు అవకాశం కల్పించారు. సీనియర్ నాయకులతో మాట్లాడి ఒప్పించకుండా బరిలోకి దిగితే గెలుపు ఏ మేరకు ఉంటుందో ఊహించుకుంటేనే తెలుస్తుంది.

నాడు కాంగ్రెస్ నేడు టీఆర్ఎస్



బాలానగర్ : జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ నాడు బీజేపీ జిల్లా అధ్యక్షునిగా విధులు నిర్వహించారు. మరికొన్ని రోజులకే రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. జడ్చర్ల. నారాయణపేట కాంగ్రెస్ పార్టీ టికెట్ ఆశించారు. రెండు చోట్ల టికెట్లు రాకపోవడంతో ఆదివారం ఉదయం తెలంగాణ భవనంలో తెలంగాణ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరావు సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలో చేరినట్లు సమాచారం.బలవంతంగా ఎర్ర శేఖర్ వర్గం కాంగ్రెస్ పార్టీ జడ్చర్ల నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి జనంపల్లి అనిరుద్ రెడ్డి మద్దతిస్తారా లేదా టిఆర్ఎస్‌కు మద్దతు ఇస్తారా తెలియాల్సి ఉంది.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

రాజాపూర్ : రాజపూర్ మండలంలోని తిరుమలాపూర్ గ్రామం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్ఎస్సి 2009-2010 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహి ంచారు. తమకు విద్యను అందించిన గురువులను సన్మానించారు. తర్వాత ఒక్కొక్క విద్యార్థులు మాట్లాడుతూ తమ యొక్క ఇంట్రడక్షన్ ఇచ్చారు. పూర్వ వైభవాలను గుర్తు చేసుకుంటూ చాలా సంతోషపడ్డారు.



సామాన్యుల జీవితాల్లో 6 గ్యారంటీల వెలుగు

మహబూబ్ నగర్ : కాంగ్రెస్ పార్టీ రూపొందించిన 6 గ్యారెంటీ ల పథకాలు సామాన్యుల జీవితాల్లో వెలుగులు తీసుకువస్తాయని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే వై శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం మహబూబ్ నగర్ 20. వార్డు. ఎస్టీ సెల్ మాజీ టౌన్ ప్రెసిడెంట్ కిషన్ నాయక్ గారి ఆధ్వర్యంలో మార్లు 20 వార్డు లో కాంగ్రెస్ పార్టీ ప్రచారం జోరుగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన డోర్ టు డోర్ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే యాన్యం శ్రీనివాస్ రెడ్డి. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్. కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిలు హర్షవర్ధన్ రెడ్డి. మరియు జహీర్ అక్తర్. ఆధ్వర్యంలో 20వ. వార్డులో ఉన్న ఓటర్లకు 6.గ్యారెంటీలు ప్రజలకు వివరిస్తూ వచ్చారు. రాష్ట్రంలో అభివృద్ధి శూన్యం అన్ని ప్రశ్నించారు. సమస్యలనీ ప్రజలని అడిగి తెలుసుకున్నారు. మహబూబ్ నగర్ ప్రజలు ప్రశ్నిస్తే వారిపైన కేసులు. కబ్జాలు. బెదిరింపులు. దాడులు పాలమూర్ లో ఉన్నాయి అన్ని ప్రజలే చెప్తున్నారని గుర్తు చేశారు. ఎక్కువ మొత్తంలో బీసీలపైనే కేసులు బెదిరింపులు ఉన్నాయని గుర్తు చేశారు. తొందరలో కాంగ్రెస్ ప్రభుత్వం మహబూబ్ నగర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే గెలుపొందుతారని ధిమ వ్యక్తం చేశారు. పేద మధ్యతరగతి వారికి కాంగ్రెస్ చాలా మేలు చేసేలా స్కీమ్ లు ఉన్నాయన్నారు. కార్యక్రమంలో బిక్కరి అనితామసుదన్ రెడ్డి, బెనహర్. సిరజ్ ఖాద్రి, అజ్మత్ అలీ అవేజ్, సాయి బాబా, ఎర్రుల నాగరాజు, శ్రీనివాస్ గౌడ్,చంద్ర శేఖర్, రమేష్. రమేష్ నాయక్, కుర్వ నరేష్ గులాం జహీర్, మమ్మద్ ఖదర్. సల్మాన్. తాహిర్. అజీజ్. పీర్ సాదిక్. ఆలిం. లక్ష్మణ్. జగదీశ్, లక్ష్మీ, సుజాత, రాజు నాయక్. శ్రీహరి నాయక్, దేవేందర్ నాయక్, చవుస్, జోగిశివ, చంద్ర మౌళి, మోయిజ్, కిరణ్, పట్టణ కాంగ్రెస్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

ఇంటింటా ఎన్నికల ప్రచారం

బాలానగర్ : జడ్చర్ల శాసనసభ్యులు లక్ష్మారెడ్డి ఆదేశాల అనుసారం బాలానగర్ మండల కేంద్రంలో ఆదివారం మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షుడు వెంకట చారి .గిరిజన నాయకుడు లక్ష్మణ్ నాయక్. లింగు నాయక్ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు అనంతరం లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు నేరుగా అందుతున్నాయి అటే టిఆర్ఎస్ ప్రభుత్వం ద్వారానే అందుతున్నాయని వారన్నారు. ఎవరు ఏమి చెప్పినా నమ్మవద్దని అభివృద్ధి చూసి ఓటి వెయ్యాలన్నారు. వారి వెంట మండల నాయకులు పాల్గొన్నారు.

శ్రీ రామలింగేశ్వర స్వామి ద్వితీయ వార్షికోత్సవం

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

దేవరకద్ర నియోజకవర్గం కౌకుంట్ల మండల పరిధి లోని పేరురు గ్రామంలో 2021వ సంవత్సరంలో గ్రామభక్తుల సహకారంతో నూతనంగా ఏర్పాటు చేసుకున్న శ్రీ రామలింగేశ్వర దేవాలయం ద్వితీయ వార్షికోత్సవ మహోత్సవం ఆదివారం అంగరంగ వైభవంగా ప్రారంభించారు. తొలి రోజు వీరశైవ ఆగమ పండితులు వేదాగమ ప్రవీణ బిరుదాంకితులు కన్మనూరు సురేష్ స్వామి, నటరాజ్ స్వామి,జగదీష్ స్వామి, అనిల్ స్వామి, ప్రాతః కాలంలో గంగా సేకరణ,శ్రీ లక్ష్మి గణపతి పూజ,పుణ్యాహవాచనం ప్రధాన మూర్తులకు విశేషంగా పంచామృత సహిత ఏకవార రుద్రాభిషేకం,శ్రీ లక్ష్మి గణపతి హెూమం,రుద్రహెూమం,మహా మృత్యుంజయ హెూమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి దేవస్థాన కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు, శివ స్వాముల బృందం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ ఆధ్యాత్మిక సంబరంలో గ్రామ ప్రజా ప్రతినిధులు,భక్తులు పెద్ద ఎత్తున సహాయ సహకారాలు అందించారు.

మంత్రి నిరంజన్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి

వనపర్తి : గడిచిన తొమ్మిదిన్నర కాలంలో రాష్ట్ర ప్రణాళి కల సంఘం ఉపాధ్యక్షుడిగా , వ్యవసాయ శాఖ మంత్రి గా సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి జిల్లా కేంద్రంలో చేసిన అభివృద్ధి మీ కండ్ల ముందు ఉందని నియోజకవర్గ ఎన్నికల సమన్వయ కర్త వంగూర్ ప్రమోద్ రెడ్డి ప్రజలకు వివరించారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని మంత్రి నివాస గృహం నుండి రాజీవ్ చౌక్ , శంకర్ గంజ్ , కమాన్ చౌరస్తా , గాంధి చౌక్ వరకు స్థానిక నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారంను నిర్వహించారు. ప్రతి వ్యాపార సముదాయం,చిరు వ్యాపారులను ఆయన ఆప్యాయంగా పలకరించారు. 2014లో స్వల్ప తేడాతో ఓడిపోయిన ఎక్కడ నిరాశ చెందకుండా ప్రజల మధ్యలోనే ఉంటూ వనపర్తి పట్టణాన్ని జిల్లాగా మార్చడం జరిగిందని ప్రజా అభివృద్ధి లక్ష్యం గా ముందుకు సాగుతున్న తరుణంలో 2018లో బారి మెజారిటీ ఇచ్చారని వచ్చిన అవకాశాన్నీ సద్వినియోగం చేసుకుని కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధి చేస్తూ ఎల్లప్పుడూ అందరకీ అందుబాటులో ఉన్నారని ఆయన వివరించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ బండారు కృష్ణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ యుగేందర్ రెడ్డి, నాయకులు డేనియల్, నారాయణ దాస్ కిట్టు, మంద రాము , సంతోష్ కుమార్ యాదవ్, రాము, భారత్, శివ, యువకులు తదితరులు పాల్గొన్నారు.



వినూత్న రీతిలో ప్రచారం

శంకర్ గంజిలో ఎన్నికల ప్రచారం కార్యక్రమంను నిర్వహించారు . ప్రతి వాణిజ్య సముదాయాలను సందర్శిస్తున్న సమయంలో అక్కడ ఉన్న చెరుకు సెంటర్ వద్ద చెరుకు రసం తీసి ప్రచార కార్యక్రమంను నియోజకవర్గ ఎన్నికల సమన్వయ కర్త వంగూర్ ప్రమోద్ రెడ్డి నిర్వహించారు.

అనిరుద్ రెడ్డి కి ఘన స్వాగతం

నవ తెలంగాణ- బాలానగర్

జడ్చర్ల అసెంబ్లీ నియోజకవర్గానికి కాంగ్రెస్ పార్టీ తరఫున టికెట్ తీసుకొని తొలిసారిగా జడ్చర్లకు వస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జనంపల్లి అనిరుద్ రెడ్డి కి ఆదివారం రంగారెడ్డి జిల్లా రాయికల్ టోల్ ప్లాజా వద్ద జడ్చర్ల నియోజకవర్గం ప్రజలు ఘన స్వాగతం పలికారు. అనంతరం బాలానగర్ మండల కూడలిలో గల జాతీయ రహదారి ప్రక్కన అంబేద్కర్ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ జడ్చర్ల అభ్యర్థి జనంపల్లి అనిరుద్ రెడ్డి మాజీ ఎంపీ మల్లు రవి నివాళులు అర్పించారు మండల నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం తన సొంత గ్రామమైన రాజాపూర్ మండలం రంగారెడ్డిగూడెం గ్రామంలో గల లక్ష్మీనారాయణ స్వామి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తల్లిదండ్రుల ఆశీర్వాదం తీసుకొని రాజాపూర్. జడ్చర్ల. ఊరుకొండ .మిడ్జిల్ మండలాలకు బయలుదేరి వెళ్లారు. ఆయన వెంట మండల నియోజకవర్గ కార్యకర్తలు అభిమానులు కార్యకర్తలు సర్పంచులు ఎంపిటిసిలు అభిమానులు అధిక సంఖ్యలో హాజరయ్యారు స్వాగతం పలికారు.



స్వతంత్ర అభ్యర్థులకు లకే బీసీల మద్దతు

నవతెలంగాణ - జడ్చర్ల

స్వతంత్ర అభ్యర్థులకు లకే బీసీల మద్దతు బీసీ సేన రాష్ట్ర అధ్యక్షుడు బూరుగుపల్లి కృష్ణ యాదవ్. జడ్చర్ల మండల కేంద్రంలోని మండల విద్యా వనరుల కేంద్రం ఆవరణలో, బీసీ సేన నాయకుల సమావేశంలో బీసీ సేన రాష్ట్ర అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణ యాదం మాట్లాడుతూ బీసీ కులగణనకు అనుకూలమని హామీ ఇచ్చిన బిజెపి పార్టీ 2019లో అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీ కుల గణన చేపట్టడం లేదని మాట మార్చిన బిజెపి పార్టీ తెలంగాణలో రాజకీయంగా ఉనికిని చాటుకోవడానికి బీసీ ముఖ్యమంత్రిని ప్రకటించి బీసీలను మభ్య పెట్టాలని చూస్తున్న బిజెపి పార్టీ , బీసీలకు 34 అసెంబ్లీ సీట్లు కేటాయిస్తామని నమ్మబలికి 16 సీట్లకు పరిమితం చేసిన కాంగ్రెస్ పార్టీల అభ్యర్థుల డిపాజిట్ గల్లంతు చేయాలని శ్రేణులకు పిలుపునిచ్చారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో ఇండిపెండెంట్గా పోటీ చేస్తున్న అభ్యర్థులకు బీసీ సేన మద్దతిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో బీసీ సేన నియోజవర్గం ప్రధాన కార్యదర్శి లింగంపేట శేఖర్, మండల ప్రధాన కార్యదర్శి గొడుగు నరసింహులు, కార్మిక విభాగం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సురభి విజయ్ కుమార్. జిల్లా నాయకులు గోపాల్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గోపాల్,రమేష్,బత్తుల నర్సిములు, వెంకటేష్,నర్సిములు మేస్త్రి లు పాల్గొన్నారు.



ప్రజాస్వామ్యంలో అంతిమ తీర్పు ప్రజలదే..

- కొడంగల్ మాజీ ఎమ్మెల్యే గుర్నాథ్ రెడ్డి



కోస్గి : కొన్ని సందర్భాల్లో డబ్బుకు ఓటు వేయొచ్చేమో కానీ.. దౌర్జన్యానికి ఓటు వేయరని.. ప్రజాస్వామ్యంలో అంతిమ తీర్పు ప్రజలదేనని కాంగ్రెస్ పార్టీ కొడంగల్ మాజీ ఎమ్మెల్యే గుర్నాథ్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ బోనీడు, దుప్పటి గట్టు, గోకుల్ నగర్, గొల్లోని బావి గ్రామాల సర్పంచులను తీవ్ర పదజాలంతో దూషించడం ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డికి తగదని అన్నారు. ముసిరిఫా గ్రామా నికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులను అధికార అహంకారంతో బలవంతంగా బీఆర్ఎస్‌లో చేర్చుకోవడం మంత్రి స్థాయికి తగదని అన్నారు. నామినేషన్లు వేయకముందే దౌర్జన్యానికి పాల్పడడం సిగ్గుచే టన్నారు. నాకు కేటాయించిన ఎమ్మెల్సీ పదవిని సైతం వదులుకున్నా అని దౌర్జన్యాలు చేస్తే కొడంగల్ ప్రజలు గెలిపించరని అన్నారు. సౌమ్య ంగా ప్రజల మెప్పును పొంది గెలవాలని సూచించారు. ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచానని ఏ ఎన్నికలలో కూడా దౌర్జన్యాలు, అలజడులు చేయలేదని ప్రజల మెప్పును పొంది గెలిచానని పేర్కొన్నారు. నరేందర్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలతో ఓ టమి భయం చుట్టు కున్న దని అన్నారు. అనంతరం పలువురు నాయ కులు మాట్లాడుతూ పక్క లోని కర్ణాటక రాష్ట్రం నుంచి ప్రజలకు డబ్బు ఎర్ర జూపి కొడం గల్‌లో దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. కేటీఆర్ కొడంగల్‌ను దత్తత తీసు కొని సిరిసిల్లాగా మారుస్తానని ఇచ్చిన వాగ్దా నాలు ఇప్పటి వరకు అమలు కాలేవని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్ర మంలో టీపీసీసీ సభ్యులు వార్ల విజయకుమార్, మండల అధ్యక్షులు రఘు వర్ధన్‌రెడ్డి, మున్సిపాలిటీ అధ్యక్షులు బెజ్జరాములు, పట్టణ అధ్యక్షులు తుడుం శ్రీనివాస్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గోవర్ధన్ రెడ్డి, కౌన్సిలర్ భాను నాయక్, అన్న కిష్టప్ప, సీసీ వెంకటయ్య, హరీష్ కుమా ర్, నాగుల లపల్లి నరేందర్, ప్రశాంత్, రమేష్ రెడ్డి, దేవేందర్, బాల కృష్ణ,ఫెరోజ్, తదితరులు పాల్గొన్నారు.

అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి చేస్తాం

- బీఎస్పీ జిల్లా ఇంచార్జీ ఎలిగెండ్ల వెంకటేష్



ధన్వాడ : అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి చేస్తాం అని బీఎస్పీ నారాయణపేట జిల్లా ఇన్‌చార్జ్ ఎలిగెండ్ల వెంకటేష్ ముదిరాజ్ అన్నారు. ఆదివారం బహు జన్ సమాజ్ పార్టీ నారా యణపేట జిల్లా ఇన్‌చార్జీ ఆధ్వర్యంలో ధన్వాడ మండల కేంద్రంలోని పురవీధుల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని సామాజిక వర్గాలకు న్యాయం చేకూరేలా బహుజన్ సమాజ్ పార్టీ మేనిఫెస్టో ఉం దని, అలాగే విద్య ,ఉద్యోగ పరంగా మంచి అవకాశం కల్పించే ఏకైక పార్టీ బీఎస్పీ మాత్రమేనని అన్నారు. ప్రజలు బీఎస్పీని ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ నాయకులు అరవింద్, ధన్వాడ మండల కోఆర్డినేటర్ గుర్రం రాజు, ధన్వాడ మండల అధ్యక్షుడు రవికుమార్ యాదవ్, మైనార్టీ మండల కన్వీనర్ మహిముధ్ ,కోశాధికారి జడల బాలరాజు, సోషల్ మీడియా ఇన్‌చార్జీ తిరుమలేష్, కురుమూర్తి, ఆనంద్, సాయి, కృష్ణ, భాస్కర్, ఆంజనేయులు, అజయ్, రఘు, బన్నీ, నిఖిల్, లౌక్షిత్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

బహుజన జెండాను ఎగురవేద్దాం

- జిల్లా చైర్మన్ రంజిత్ కుమార్

మల్దకల్ : బహుజన జెండాను ఎగురవేద్దాం నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ రంజిత్ కుమార్ అన్నారు. ఆదివారం మం డలంలోని 52వ రోజు పెద్ద తండా, చిన్న తండా నుంచి గ్రా మంలో ఏఐఎఫ్‌బీ బలపరచిన ఎమ్మెల్యే అభ్యర్థి, నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో గద్వాల నియోజకవర్గం పోటీ చేయనున్నట్లు పేర్కొ న్నారు. గద్వాల కోటపైన బహుజన జెండాను ఎగురవేసేందుకు గద్వా ల ప్రజలు అవకాశం ఇచ్చి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో నడిగడ్డ హక్కులపోరాట సమితి నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



వైభవంగా రాయపురంలో..

ఇంటింటికీ కృష్ణన్న ప్రచార యాత్ర



నవతెలంగాణ - గట్టు మండలంలోని మాచర్ల గ్రామంలో ఇంటింటికీ కృష్ణన్న ప్రచారంలో భాగంగా హాజరైన ఎమ్మెల్యే తనయుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డి, సర్పంచ్, బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే తనయుడికి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తనయుడు బండ్ల సాయిసాకేత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు మోసపోవద్దని కాంగ్రెస్ పార్టీ ప్రకటించే ఉత్తుత్తా హామీల భారీన పడవద్దని కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఐదు హామీలు నెరవేరడం లేదని ఆరోపించారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ఉట్టి మాటలేనని స్థానిక బస్సు డిపోకు చెందిన ఆర్డినరీ బస్సు ఉంటేనే అనుమతి స్తున్నారని అన్నారు. 200 యూనిట్ల కరెంట్ ఫ్రీ అని చెప్పి పాత బిల్లులన్ని కట్టాలని కండీషన్లు పెడుతు న్నార న్నారు. ఇంట్లో ముగ్గురికీ పింఛన్ కట్ చేసి మహిళలకు ఇచ్చే రూ.2000 ప్రోత్సాహక అమౌంట్‌ను ఇస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 6 నెలలు కావస్తున్నా సబ్సిడీ కింద రూ.600లకు గ్యాస్ సిలిండర్ లేదని అన్నారు. గద్వాల ప్రజలు బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని వదులు కోవద్దని, అభివృద్ధి పనులు చేస్తున్న బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ని బలపర్చాలని కోరారు. ఈ కార్యక్ర మంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబు రామన్ గౌడ , ఎంపీపీ జె. విజయ్ కుమార్ , సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు బాసు హనుమంతు నాయుడు, సర్పంచ్, ప్రవీణ్ గట్టు మండల సర్పంచులు, ఎంపీటీసీలు, సింగల్ విండో డైరెక్టర్లు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బల్గేరా రామకృష్ణ, కార్యకర్తలు, మహిళలు , యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

- కాంగ్రెస్ పార్టీ జోగులాంబ గద్వాల ఎమ్మెల్యే అభ్యర్థి సరిత



మల్దకల్ : కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం అని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సరిత అన్నారు. ఆదివారం పల్లె పల్లెన కాంగ్రెస్ ప్రచారంలో భాగంగా మండలంలోని దాసరపల్లి ,మేకల్ సోంపల్లి గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ గద్వాల ఎమ్మెల్యే అభ్యర్థి సరిత ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సంద ర్భంగా మేకల సోంపల్లి మహిళలు కాంగ్రెస్ పార్టీ గద్వాల ఎమ్మెల్యే అభ్యర్థి , బహుజన బిడ్డ సరితకు నిమ్మకాయల దండ వేసి దిష్టి తీశారు. అలాగే దాసర్‌పల్లి ఎంపీటీసీ గోవింద్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసు కున్నారు. ఏ పల్లెకు వెళ్లినా.. ఏ గడప తట్టిన ప్రజలు తమ కష్టాల గో డును తమ దృష్టికి తీసు కొస్తున్నారని అన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ. గత పాలకులు తమ కుటుంబాల అభివృద్ధి కోసం పడు తున్న తపన ప్రజల సంక్షేమంపై లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బడుగు, బలహీన వర్గాల బహుజన బిడ్డగా.. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా వచ్చిన కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని గ్రామ స్తులను అభ్యర్థించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు ఒకేసారి రూ.2 లక్షల రుణమాఫీ, రైతు బంధూ ఏటా ఎకరానికి రూ.15 వేలు, కౌలు రైతులకు రూ.12 వేల పెట్టుబడి సాయం, ఇందిరమ్మ ఇంటికీ రూ. 5 లక్షలు, రూ.500 లకు గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు సౌకర్య ం తదితర సంక్షేమ పథకాలను అందజ ేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజ్వారం శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీ లక్ష్మీదేవి వెంకటన్న, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గంజిపేట్ శంకరన్న, మధుసూదన్ బాబు, బండ్ల రాజశే ఖరరెడ్డి, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు నల్లారెడ్డి, అమర వాయి కృష్ణారెడ్డి, అల్వాల రాజశేఖరరెడ్డి, ఉప సర్పంచ్ భీసన్న, సంతోష్, డీ. సత్యరెడ్డి, ఆంజనేయులు, మాజీ ఎంపీపీలు వెంకటన్న, గోవింద్, తాటికుంట సర్పంచ్ ఆంజనేయులు, మల్దకల్ ఎంపిటీసి తిమ్మప్ప, నీలిపల్లి సర్పంచ్ ప్రకాష్, ఎంపీటీసీ శివారెడ్డి, సద్దనో ముపల్లి గోపాల్, ఆంజనేయులు, ఉప సర్పంచ్ బజారన్న, అబ్బాస్, రాజు రెడ్డి, భాస్కర్ రెడ్డి, అయ్యప్ప, కుమార్ రెడ్డి, ధర్మరాజు, పెద్ద ఆంజనేయులు, జహ ంగీర్, కరాటే సత్యం, కొత్త గణేష్, మ్యడం రామకృష్ణ, జమ్మిచేడు రాము, నాగరాజు ఆచారి తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లో చేరిక

ధరూర్ : గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కేటీదొడ్డి మండలంలోని మైలగడ్డ గ్రామా నికి చెందిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీ లకు చెందిన నాయ కులు, కార్యకర్తలు దాదాపు 30 మంది బీఆర్ఎస్ పార్టీ లోకి చేరారు. పార్టీలో చేరిన వారికీ ఎమ్మెల్యే అభ్యర్థి బండ్ల కృష్ణమోహన్ రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రామకృష్ణ, బీఆర్ఎస్ నాయకులు శేఖర్, చంద్రశేఖర్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

ధరూర్ : గద్వాల నియోజకవర్గం గద్వాల మండలం చెనుగోనిపల్లి గ్రామానికి చెందిన బిజెపి పార్టీ మాజీ సర్పంచులు బుచ్చన్న, కురుమన్న లు కాంగ్రెస్ పార్టీ నాయకులు రాఘరామి రెడ్డి అధ్వర్యంలో 200 మందితో కాంగ్రెస్ పార్టీ గద్వాల ఎమ్మెల్యే అభ్యర్థి సరితమ్మ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు... ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ ,బిజెపి పార్టీలు అధికారంలోకి వచ్చి అభివృద్ధి మరిచిందని, గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు...ఈ కురువ వేణు,చందు పాషా,లిక్కి నరిసింహులు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బండ్ల రాజశేఖరరెడ్డి, మధుసూదన్ బాబు, గంజిపేట్ శంకర్, నల్లారెడ్డి, శ్రీనివాస్ గౌడ్,అల్వాల రాజశేఖరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం తగదు

- తెలంగాణ రాష్ట్ర నిజనిర్ధారణ కమిటీ



మరికల్ : ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం తగదని తెలంగాణ రాష్ట్ర నిజనిర్ధారణ కమిటీ పేర్కొ ంది. ఆదివారం మరికల్ మండలంలోని చిత్తనూర్, ఎక్లా స్పూర్, జిన్నారం, కన్మనూర్ తదితర గ్రామాలలో పర్యటి ంచారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర నిజనిర్ధారణ కమిటీ సభ్యులు రత్నం, న్యాయవాది విజయలక్ష్మి, సోమయ్యలు మాట్లాడుతూ మరికల్ మండలంలోని చిత్తనూరు గ్రామ సమీపంలో నిర్మాణం చేపట్టిన ఇథ నాల కంపెనీని వెం టనే రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేయా లని డిమాండ్ చేశారు. ఎక్లాస్పూర్ గ్రామం స్టేజి వద్ద కంపెనీ చెత్త కెమికల్ ట్యాం క్‌ను ప్రజలు పట్టుకోవడం జరిగిందన్నారు. ట్యాంకులో ఏమున్నది అనే విషయాన్ని చూపించాలని గ్రామస్తులు బైఠాయించినట్లు పేర్కొ న్నారు. ట్యాంకులో ఏముందో తెలపాలని, టెస్టింగ్‌కు పంపించాలని ప్రజలు పట్టు బట్టడం తప్పా అని ప్రశ్నించారు. ఇంతలో నారా యణపేట డీఎస్పీ కే సత్యనారాయణ వాహనం ముందు ధర్నా చేస్తున్న ఆందోళన కారులపై లాఠీచార్జ్ చేయా లంటూ పోలీ సులకు హుకూం జారీ చేయడం చేసినట్లు ప్రజలు చెప్పారని పేర్కొన్నారు. గత వారం రోజుల నుం చి పోలీ సులు ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నా రన్నారు. గ్రామాలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా వైద్య సదుపాయాలను నిర్వహించాలన్నారు. చిత్తనూర్, జిన్నారం, ఎగ్లాస్పూర్, కన్మనూర్ గ్రామ ప్రజలకు భయ భ్రాంతులకు కావద్దని ధైర్యాన్ని చెప్పారు. ఇట్టి విషయం పై పూర్తి నివేదికను ప్రభుత్వానికి, హైకోర్టు, సుప్రీ ంకోర్టు, అందజేయనున్నట్లు పేర్కొన్నారు. సంఘటనకు కారకులైన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర నిజ నిర్ధారణ కమిటీ సభ్యులు డాక్టర్ బాబురావు, విజయ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

రాగజీనగరం చెరువును సుందరీకరణ చేస్తాం : మంత్రి



నవ తెలంగాణ - వనపర్తి

రాజనగరం చెరువు పనులను పావు వంతు వరకే చేపట్టాల్సి వచ్చిందని . మిగిలిన పనులన్నీ పూర్తి చేసి చాలా అద్భుతంగా సుందరీకరణ గా తీర్చిదిద్దుతామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని 12వ వార్డు కౌన్సిలర్ అలివేల గోపాల్ , జిల్లా గొర్రెల కాపురుల సంఘం జిల్లా అధ్యక్షుడు కురుమూర్తి యాదవ్ ల ఆధ్వర్యంలో రాజనగరానికి కు చెందిన 30 మంది , ఖిల్లా ఘనపురం మండలం పర్వతాపూర్ గ్రామానికి చెందిన 15 మంది బీజేపీ, కాంగ్రెస్ నాయకులు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సమక్షంలో ఆదివారం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రేపటి తరం కోసం భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకుని ఇప్పటికే ఎన్నో పనులను చేసి మీ ముందర పెట్టామన్నారు. పట్టణంలోని మురికి నీళ్లు మొత్తం రాజనగరం చెరువులోకి వస్తున్నాయని, దీనివల్ల పంటలు అన్ని విషతుల్యం అవుతాయన్నారు. ఆహారం తీసుకున్న వారు సైతం రోగాల బారిన పడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. అందుకోసం చెరువు సుందరీకరణ పనులు చేపట్టి ఆహ్లాదకరంగా మారుస్తానన్నారు. ట్రీట్మెంట్ ప్లాంట్లో-2లో భాగంగా ఒకటి నల్ల చెరువు నుండి వచ్చే మరుగు నీటిని, పట్టణం నుండి వచ్చే మురుగునీటిని ట్రీట్మెంట్ ప్లాంట్ చేయడం వల్ల నీరు శుద్ధజలం గా మారుతుందన్నారు. ఇందుకోసం గతంలోనే ఇందుకు సంబంధించి ప్రణాళికలు సిద్ధం చేసినట్లు గుర్తు చేశారు. ఎవరు కలగనని విధంగా , ఆహ్లాదకరమైన వాతావరణం కు కేంద్రం గా అమ్మ చెరువు ను తయారు అవుతుందన్నారు. జిల్లా కేంద్రం అయిన తరువాత అన్ని రకాల వసతులు కల్పించడం వల్ల ఎన్నో కొత్త కొత్త షాపింగ్ మాల్స్ రావడం వల్ల ఉపాధి అవకాశాలు వస్తున్నాయన్నారు. మనిషి కి పని చేసి బ్రతుకు దెరువుపై ఆలోచన ఉండాలని, పని చేయడం ద్వారా ఉన్నతంగా ఎదగాలన్నారు. కార్యకర్తలు ఎవరైనా తమ పనులు తాము చేసుకుంటూనే సమయం దొరికినప్పుడల్లా పార్టీ కోసం పని చేయాలని సూచించారు.

బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి సంతోష్ కుమార్ యాదవ్ చేరిక

బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి సంతోష్ కుమార్ యాదవ్ తో పాటు 10 మంది బిజెపి కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎన్నికల సమన్వయ కర్త వంగూర్ ప్రమోద్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్, రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్ విజయ్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్ గౌడ్, జిల్లా గొర్రెల కాపరుల సంఘం అధ్యక్షుడు కురుమూర్తి యాదవ్, సీనియర్ నాయకులు రాములు యాదవ్, సింగిల్ విండో చైర్మన్లు రఘు వర్ధన్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి మండల యువజన సంఘం అధ్యక్షుడు చిట్యాల రాము పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు నాగం జనార్ధన్ రెడ్డి రాజీనామా



నవ తెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఎన్నికల సమయం దగ్గర పడుతున్న క్రమంలో కాంగ్రెస్ పార్టీ కి భారీ షాక్ తగిలింది. కాంగ్రెస్ పార్టీ నేత నాగం జనార్ధన్ రెడ్డి..పార్టీ కి రాజీనామా చేశారు. అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున కార్గేకు రాజీనామా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయనకు కాంగ్రెస్లో తన ప్రస్థానాన్ని టిఆర్ఎస్ లో చేరిన తీరు తెలంగాణ ఉద్యమ నేపథ్యాన్ని సుదీర్ఘంగా వివరించారు.బీఆర్ఎస్ లో చేరబోతున్నట్లు ఆయన ప్రకటించారు.నాగర్ కర్నూల్ టికెట్ దక్కకపోవడంతో కాంగ్రెస్ కు గుడ్ బై చెప్పాలని నిర్ణయించుకున్నట్లు ఆయన ఇదివరకే ప్రకటించారు. మరో రెండు మూడు రోజుల్లో బీఆర్ఎస్ లో చేరుతారని జోరుగా ప్రచారం సాగినా ఇప్పటికే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో సంప్రదింపులు జరిపినట్లు సమాచారం. ఆదివారం సాయంత్రం మంత్రి కేటీఆర్ తో నాగం జనార్ధన్ రెడ్డి భేటీ అవుతారని సమాచారం. తమ పార్టీలోకి రావాలని మంత్రి కేటీఆర్ ఆహ్వానించనున్నారట. జనార్ధన్ రెడ్డి త్వరలోనే సీఎం కేసీఆర్ సమక్షంలో గులాబీ తీర్థం పుచ్చుకోనున్నారు. నాగర్ కర్నూల్ టికెట్ రాజేశ్ రెడ్డికి కేటా యించింది కాంగ్రెస్ అధిష్టానం. అప్పటి నుంచి నాగం తీవ్ర నిరాశలో ఉన్నారు. కాంగ్రెస్ లో టికెట్ రానివారంతా బీఆర్ఎస్ లోకి,బీఆర్ఎల్‌లో టికెట్ రాని వారంతా కాంగ్రెస్ లో చేరుతున్నారు. ఇప్పటికే చాలా మంది కాంగ్రెస్ పార్టీని వీడారు.

సంత 'చింత '

- వసతులు లేనిచో అమ్మకదారులకు కొనుగోలుదారులకు ఇకట్లు.
- మూగ జీవాలకు నీటి తొట్లు ఏర్పాటు చేయని సంత

నవతెలంగాణ - బిజినేపల్లి

నాగర్ కర్నూల్ జిల్లా బిజినాపల్లి మండలంలో అతిపెద్ద సంతగా కొనసాగుతుంది ఈ సంతకు నలుమూలల నుండి వచ్చే వ్యాపారాలకు ఆర్థికంగా అభివృద్ధి చెందుటకు ఈ తోడ్పాటుగా ఉంటుంది. కానీ ఈ సంత ప్రధాన కూడలి ఇరువైపులా ఉండటం వల్ల ప్రజలకు ఇబ్బందిగా ఉంటుంది. మరియు రోడ్డుపై వాహనాల రద్దీ ఎక్కువగా ఉండటం వల్ల జనాలకు ఇబ్బందిగా ఉంటుంది. రోడ్డు ఇరువైపులా కూరగాయలు పోయడం వల్ల దుమ్ము ధూళి చేరి ప్రజలకు హాని కలిగించే అవకాశం ఉంటుంది కాబట్టి సంత జనాన్ని చూసి ప్రభుత్వమే సంతకు స్థలం సేకరణ చేసి ప్రత్యేక మార్కెట్ను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. ఈ సంతకు మండలంలో ఉన్న అనేక గ్రామాల నుంచి వేలాదిమంది వస్తారు కాబట్టి ట్రాఫిక్ ఇబ్బంది కలుగుతుంది మరియు వాహనాలను ఆపేదానికి పార్కింగ్ లేకపోవడం ప్రమాదాలకు దారితీస్తుంది. కాబట్టి వాహనాలకు ప్రత్యేకంగా పార్కింగ్ స్థలాన్ని కేటాయించాలని ప్రజలు కోరుకుంటున్నారు. అదేవిధంగా ప్రమాదాలను అరికట్టవచ్చని ఆశిస్తున్నారు. ఈ సంతకు రోడ్డుకు మధ్యలో ఉండటం వల్ల రోడ్డు ప్రమాదాలు అధికంగా జరిగే అవకాశం ఉంటుంది. అదేవిధంగా మండలానికి అతి దగ్గరలో పాలమూరు రంగారెడ్డి రిజర్వాయర్ ఉండడం వల్ల సామర్థ్యానికి మించి లోడుతో తిప్పలు వెళ్లడం వల్ల ప్రమాదాలు జరగడానికి అవకాశం ఉంటుందన్నారు. కాబట్టి ఈ వాహనాలను నియంత్రించి రోడ్డు ప్రమాదాలను అరికట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు. ప్రతివారం జరిగే సంతకు అనేక గ్రామాల నుండి అధిక మొత్తంలో జనాలు వస్తారు. ఈ సంతకు రోడ్డుకు ఇరువైపులా ఉండడం వలన ప్రజలకు ఇబ్బందిగా ఉంటుంది అదేవిధంగా రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుంది. కావున దీనికి ప్రత్యేక స్థలం కేటాయించి మార్కెట్ ను ఏర్పాటు చేసినట్లయితే బాగుంటుందని ప్రజలు తెలిపారు.

ఈ సంతకు నలుమూలల నుండి వచ్చే వ్యాపారాలకు ఆర్థికంగా అభివృద్ధి చెందుటకు ఈ తోడ్పాటుగా ఉంటుంది. కానీ ఈ సంత ప్రధాన కూడలి ఇరువైపులా ఉండటం వల్ల ప్రజలకు ఇబ్బందిగా ఉంటుంది. మరియు రోడ్డుపై వాహనాల రద్దీ ఎక్కువగా ఉండటం వల్ల జనాలకు ఇబ్బందిగా ఉంటుంది. రోడ్డు ఇరువైపులా కూరగాయలు పోయడం వల్ల దుమ్ము ధూళి చేరి ప్రజలకు హాని కలిగించే అవకాశం ఉంటుంది





సంతవల్ల ప్రజలకు ఇబ్బందిగా ఉంది



కూరగాయలపై దుమ్ము ధూళి పడుతుండడం వలన ప్రజలకు అనారోగ్య సమస్యలు ఏర్పడతాయి కావున ఈ సంతకు ప్రత్యేక స్థలం కేటాయించి మార్కెట్ ను ఏర్పాటు చేసినట్లయితే బాగుంటుందని ప్రజలకు సౌకర్యంగా ఉంటుంది.

పోలుమూరి అంజి
కూరగాయల వ్యాపారి

కిరాణం షాపులు ,కూరగాయల షాపులు వేరువేరుగా ఉండాలి

సంతకు అనేక చుట్టుపక్కల గ్రామాల నుంచి అధిక మొత్తంలో ప్రజలు వస్తారు. తమ వారాంతపు రోజుకు సరిపడే నిత్యవసర సరుకులు తీసుకుపోతారు .కావున కిరాణం షాపుల ముందు కూరగాయల పెట్టడం వల్ల షాపులకు రావడానికి కొంత ఇబ్బందిగానే ఉంటుంది. కావున కిరాణం షాపులు కూరగాయల షాపులు వేరువేరుగా ఉంటే బాగుంటుంది.

సాయిబబా, కిరాణం వ్యాపారి

కల్వకుర్తి నియోజకవర్గంలో త్రిముఖ పోటీ..!

- ప్రచారంలో దూసుకుపోతున్న అన్ని పార్టీల నాయకులు
- అభ్యర్థి కసిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో భారీ చేరికలు..!
- కసిరెడ్డి విజయం కోసం రంగంలోకి ముఖ్య నాయకులు









ప్రతి ఎన్నికలలో విలక్షణమైన తీర్పు ఇస్తూ వస్తున్న కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలు ఈసారి ఎలాంటి తీర్పు ఇస్తారో వేచి చూడాలి. ఈసారి నియోజకవర్గంలో త్రిముఖ పోటీ నెలకొనే అవకాశం ఉంది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి ఎన్నికల బరిలో నిలిచారు. బీఆర్ఎస్ అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పోటీ చేస్తున్నారు. బీజేపీ అభ్యర్థి తల్లోజు ఆచారి ఆరవ సారి తన అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు పోటీలో నిలిచారు. అధికార పార్టీలో ఎమ్మెల్సీగా కొనసాగిన కసిరెడ్డి నారాయణరెడ్డి అధికార పార్టీ నాయకుల వైఖరి నచ్చక కాంగ్రెస్ పార్టీలో చేరి అనూహ్య పరిణామాల మధ్య కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎంపికయ్యారు.

నవతెలంగాణ- కల్వకుర్తి

కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేయడం వల్ల అన్ని మండలాలలో ఆయనకు పెద్ద సంఖ్యలో అనుచర వర్గం ఉంది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎంపిక అయిన తర్వాత నియోజకవర్గం లోని వివిధ మండలాలకు చెందిన అధికార పార్టీ ఎంపీపీలు, జడ్పీటీసీలు, సర్పంచ్ లు, ఎంపీటీసీలు, పలువురు ముఖ్య నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం నియోజకవర్గంలో ఎంతో కృషి చేసిన సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి టికెట్ దక్కకపోవడంతో కొంత అసంతృప్తిగా ఉన్నప్పటికీ ఆయనను అధిష్టానం బుజ్జగించింది. దీంతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి కి మరింత బలం తోడైంది. సుంకి రెడ్డి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తారని బీఆర్ఎస్, బిజెపి నాయకులు భావించినప్పటికీ కాంగ్రెస్ పెద్దలు రంగంలో దిగి ఆయనతో రాజీ కుదిరించారు. సిడబ్ల్యూసి సభ్యులు మాజీ ఎమ్మెల్యే వంశీచంద్ రెడ్డి నారాయణరెడ్డి విజయం కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఆయన అనుచరులు సైతం ఎన్నికల ప్రచారంలో ఉధృతంగా పాల్గొంటున్నారు. నాగర్ కర్నూల్ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీ సింగ్ సైతం నారాయణరెడ్డి విజయం కోసం ఎంతో కృషి చేస్తున్నారు. వెల్దండ మండలానికి చెందిన సంజీవ్ యాదవ్ గత అసెంబ్లీ ఎన్నికలలో బీఆర్ఎస్ అభ్యర్థి జైపాల్ యాదవ్ విజయం కోసం కృషిచేసి మండలంలో దాదాపు 6వేల ఓట్ల మెజార్టీ తీసుకొచ్చారు. ఆ ఓట్ల తోనే ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ గెలుపొందినట్లు అప్పట్లో చర్చ కొనసాగింది. ప్రస్తుతం ఆయన కసిరెడ్డి నారాయణరెడ్డి విజయం కోసం తీవ్రంగా కృషి చేస్తున్నారు. ఈసారి కసిరెడ్డికి పదివేల ఓట్ల మెజార్టీ తెస్తానని సంజీవ్ యాదవ్ అంటున్నారు. వారితోపాటు నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన పార్టీ సీనియర్ నాయకులు సైతం కసిరెడ్డి కోసం శ్రమిస్తున్నారు.

-జైపాల్ యాదవ్ కు తలనొప్పిగా మారిన నాయకుల మధ్య నెలకొన్న విభేదాలు

కల్వకుర్తి బీఆర్ఎస్ అభ్యర్థి సిట్టింగ్ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ కు స్థానిక నాయకుల మధ్య నెలకొన్న విభేదాలు తలనొప్పిగా మారాయి. ప్రభుత్వంపై వ్యతిరేకతతో ఇప్పటికే అనేక ఇబ్బందులు పడుతున్న ఆయన నాయకుల మధ్య సయోధ్య కుదరకపోవడంతో పార్టీ నాయకులు తలలు పట్టుకుంటున్నారు. ఇటీవల వెల్దండ మండల కేంద్రంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో వెల్దండ సర్పంచ్ భూపతిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ వెంకటయ్య గౌడ్ ల మధ్య నెలకొన్న విభేదాలు ఎమ్మెల్యే సాక్షిగా బట్టబయలు అయ్యాయి. సభా వేదిక మీదే తీవ్రస్థాయిలో విమర్శలు చేసుకొని ఒకరిపై ఒకరు తీవ్ర పదాచారంతో దూషించుకున్నారు. కడ్తాల్ మండలంలో సైతం ఇటీవల నాయకుల మధ్య గొడవ జరిగినట్లు సమాచారం. కల్వకుర్తి మండలంలో ఇదే పరిస్థితి నెలకొంది. నాయకుల మధ్య సయోధ్య కుదిరించడానికే సగం సమయం సరిపోతుందన్న అభిప్రాయం పలువురు వ్యక్తం చేస్తున్నారు. పదేళ్ల పాలనలో జరిగిన అభివృద్ధి సంక్షేమ పథకాలే ఈ ఎన్నికలలో గట్టెక్కిస్తాయి అనే నమ్మకంతో అధికార పార్టీ నాయకులు ముందుకు సాగుతున్నారు. ముఖ్యంగా రైతుబంధు, వృద్ధాప్య పింఛన్ల లబ్ధిదారులు మొత్తం గంపగుత్తగా బీఆర్ఎస్ పార్టీకే ఓట్లు వేస్తారని వారు నమ్ముతున్నారు. దళిత బంధు పథకం అధికార పార్టీ నాయకులకు ఇబ్బందులు తెచ్చి పెట్టింది. ఈ పథకం ద్వారా గ్రామాలలో ఒకరిద్దరి అధికార పార్టీ నాయకులకే లబ్ధి చేకూరడంతో మిగతా దళిత కుటుంబాలు అధికార పార్టీ నాయకులపై రగిలిపోతున్నారు. ఏ గ్రామానికి వెళ్ళిన దళిత బంధు పథకం పై నాయకులను నిలదీస్తున్నారు.

-ఆరోసారి ఎన్నికల బరిలో తల్లోజు ఆచారి..!

ఇప్పటికే కల్వకుర్తి నియోజకవర్గం నుంచి ఐదు సార్లు బిజెపి అభ్యర్థిగా పోటీ చేసిన తల్లోజు ఆచారి ఐదవ సారి ఎన్నికల బరిలో నిలిచి తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. 1994, 2004, 2009, 2014, 2018 ఎన్నికలలో బిజెపి అభ్యర్థిగా పోటీ చేశారు. 2014 అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి చేతిలో కేవలం 78 ఓట్ల తేడాతో ఓటమి చెందారు. 2018 అసెంబ్లీ ఎన్నికలలో బీఆర్ఎస్ అభ్యర్థి జైపాల్ యాదవ్ చేతిలో 3400 ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. ఈసారి ఎలాగైనా కల్వకుర్తి గడ్డపై బీజేపీ జెండా ఎగురవేయాలని ఆయన తీవ్రంగా కృషి చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వంపై ప్రజలలో ఉన్న వ్యతిరేకతతో పాటు బిజెపి, బీఆర్ఎస్ పార్టీలు కుమ్మక్కయ్యాయి అనే సంకేతాలు ప్రజలలోకి బలంగా వెళ్లడంతో బిజెపి పార్టీకి కొంత ఇబ్బందికర పరిస్థితులు నెలకొనే అవకాశాలు కనిపిస్తున్నాయి. కొంతమంది ముఖ్య నాయకులు సైతం బిజెపిని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. కల్వకుర్తి తో పాటు వివిధ మండలాలలో బిజెపికి ద్వితీయ శ్రేణి నాయకత్వ కొరత ఉండడంతో బిజెపి అభ్యర్థి ఆచారి అన్ని తానే అయ్యి ముందుకు సాగుతున్నారు.

-చిన్న చితక పార్టీల ప్రభావం అంతంత మాత్రమే

కల్వకుర్తి నియోజకవర్గం లో చిన్న చితక పార్టీల పరిస్థితి అంతంత మాత్రంగానే ఉంటుంది. ఈసారి ఇక్కడ బీఎస్పీ అభ్యర్థి శ్రీనివాస్ యాదవ్ పోటీ చేయడానికి ఏర్పాట్లు చేసుకుంటున్నారు. అయితే నియోజవర్గంలో బలమైన అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలుస్తుండడంతో బీఎస్పీ పరిస్థితి ఎలా ఉంటుందో వేచి చూడాలి.

చాగదోణ ప్రభుత్వ పాఠశాలకు మహర్దశ

- సరైన రవాణా సౌకర్యం లేని ఆ ఊరు
- సొంత ఊరిపై మమకారం చాటుకున్న ఎంపీపీ జె.విజయ్ కుమార్
- పాఠశాలలోనే,నిరంతరం పర్యవేక్షణ అందరిదీ భాగస్వామ్యం

జోగులాంబ గద్వాల జిల్లా లేనివిధంగా ఇక్కడ లేనివిధంగా పాఠశాలను గట్టు మండల పరిధిలోని చాగదాన గ్రామంలో ప్రభుత్వ పాఠశాలల స్వరూపాన్ని సమగ్రంగా మార్చే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'మన ఊరు-మన బడి', 'మన బస్తీ-మన బడి'కార్యక్రమంలో పాఠశాలను ప్రైవేటు పాఠశాల దీటుగా గవర్నమెంట్ పాఠశాల పాఠశాలను చూడడానికి ఇతర గ్రామాల నుంచి నిత్యం రోజు విద్యార్థులు ప్రజలు వస్తూ ఉంటారని అక్కడున్న గ్రామస్తులు చెప్తా ఉంటారు. ఇక్కడ ఉన్నటువంటి పాఠశాల జోగులాంబ గద్వాల జిల్లాలలోని లేదని గ్రామస్తులు అంటున్నారు



నవ తెలంగాణ-గట్టు

గట్టు మండలంలోని చాగదోణ ప్రభుత్వ పాఠశాల. ప్రభుత్వం ఫ్లాగ్‌షిప్ ప్రోగ్రామ్‌గా చేపట్టిన ఈ కార్యక్రమంలో మొదటి దశలో ఈ పాఠశాల ఎంపికైంది. సర్కారు బడుల్లో సౌకర్యాలు కల్పించి విద్యార్థులకు ఆంగ్ల మాధ్యమంలో మెరుగైన విద్య అందించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మన ఊరు-మనబడి కార్యక్రమం చాగదోణ లో ఎంపీపీ జె.విజయ్ కుమార్ కృషితో విజయవంతమైందని గ్రామస్తులు అంటున్నారు ఎక్కడలేని విధంగా చారకొండ గ్రామం పాఠశాల మాత్రం ఎంతో అభివృద్ధి చెందిందని గ్రామస్తులు యువకులు విద్యార్థులు పాఠశాల ఉపాధ్యాయులు అంటున్నారు ఇలాంటిది ఇలాంటి వ్యక్త గ్రామానికి దొరకడం ఎంతో అదృష్టమని గ్రామస్తులు అంటున్నారు. మన ఊరు-మన బడి కార్యక్రమంలో భాగంగా చాగదోణ పాఠశాల భవనాలకు మరమ్మతులు, రంగులు, ప్రహరీ, విద్యార్థులు, ఉపాధ్యాయుల కోసం ఫర్నీచర్, డిజిటల్ తరగతులు, పరిశుభ్రమైన తాగునీరు, గ్రీన్ చాక్‌పీస్ బోర్డులు, మేజర్, మైనర్ రిపేర్లు, కిచెన్‌షెడ్స్, టాయిలెట్ల నిర్మాణం,

అదనపు తరగతి గదుల కల్పన, హైస్కూల్ లో డైనింగ్‌హాల్, విద్యుత్తు సౌకర్యం, ఎల్ఈడీ లైట్లు, ఫ్యాన్ల ఏర్పాటు వంటి పనులను పూర్తి చేశారు.తన ఊరి పాఠశాలకు అభివృద్ధి కోసం పూర్వ విద్యార్థులను, తన స్నేహితులను, ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేశారు. పాఠశాల ప్రహరీ గోడ ఎత్తును పెంచి భద్రత కల్పించారు శిథిలమైన గదులకు కొత్త హంగులతో మరమ్మతులు చేయించారు ఉన్నత పాఠశాల కోసం డైనింగ్ హాల్ నిర్మించారు ఒక్కొక్క తరగతి గదికి నాలుగు ఫ్యాన్లు, నాలుగు ఎల్ఈడీ ట్యూబ్‌లైట్లు ఏర్పాటు చేశారు. విద్యార్థులు చేతులు కడుక్కోవడానికి నల్లాలను ఏర్పాటు చేశారు బిల్డింగ్ యాజ్ ఏ లర్నింగ్ ఎయిడ్ కాన్సెప్ట్‌తో చిత్రాలు వేయించారు





సర్కారు బడుల్లో చక్కటి వసతులు కల్పిస్తున్నాం



తెలంగాణ రాష్ట్ర విద్యార్థులకు మెరుగైన బోధన అందించేందుకు మన సీఎం కేసీఆర్ మన ఊరు- మన బడికి శ్రీకారం చుట్టాం.ప్రభుత్వం విద్యారంగాన్ని పరిష్టం చేసేందుకే మనఊరు మన బడి కార్యక్రమం అని అన్నారు విద్యార్థులంతా శ్రద్ధగా చదువుకోవాలని..తామంతా సర్కారు బడుల్లో చదివిన వాళ్లమేనన్నారు. సర్కారు బడుల్లో చక్కటి వసతులు కల్పిస్తున్నాం.

విజయ్ కుమార్ ,ఎంపీపీ

జోరందుకున్న చేరికలు.. ప్రచారాలు

- రాత్రి లేదు పగల్లేదు..
- ఆందోళన వ్యక్తం చేస్తున్న ప్రజలు
- ఎన్నికల నియమాలు పాటించాలి

నవతెలంగాణ - బల్మూరు

అచ్చంపేట నియోజకవర్గం ఎస్సీ రిజర్వుడు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఎన్నికల ప్రచారం జరుగుతుందని.. జనరల్ నియోజకవర్గాన్ని తలపిస్తుందని.. హంగు ఆర్భాటాలతో ఆర్థిక హంగామా తో ప్రచారాలు కల్పిస్తున్నాయని పలువురు అభిప్రాయపడుతున్నారు. 2023 ఎన్నికలను కాంగ్రెస్, టీఆర్ఎస్ ఎంతో ప్రతిష్టగా భావిస్తున్నట్లు నువ్వా నేనా అన్న చందంగా పోటీ పడుతున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఎలాగైనా ఈ ఎన్నికల్లో హ్యాట్రిక్ సాధించేందుకు టిఆర్ఎస్ అభ్యర్థి గువ్వల బాలరాజు ప్రయత్నిస్తుండగా.. అంతకంటే ధీమాగా కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ వంశీకృష్ణ ఎంతో కాలంగా తాను ప్రజా వైద్యునిగా స్థానికుడిగా కాంగ్రెస్ పార్టీ వీడని నాయకుడిగా అచ్చంపేట ప్రజానీకానికి చీర పరిచితుడుగా ఉన్నాను అని ప్రచార రంగంలో ఉన్నాడు.

అచ్చంపేట నియోజకవర్గం అభివృద్ధిని బలపరచాలని ఆగడాలను ప్రోత్సహించే వారిని అరికట్టాలని వంశీకృష్ణ సతీమణి అనురాధ మరోవైపు ప్రచారంలో ముమ్మరంగా పాల్గొంటున్నారు. అచ్చంపేట అసెంబ్లీ ఎన్నికల్లో ఇంతటి పూట పోటీ ప్రచారం గతంలో ఎన్నడు చూడలేదని ప్రధానంగా కాంగ్రెస్ బీఆర్ఎస్ మధ్యనే పోటీ కొనసాగుతుందని చర్చించుకుంటున్నారు.

నియోజకవర్గంలోని వివిధ గ్రామాలలో కాంగ్రెస్ టీఆర్ఎస్ పార్టీల వారు రాత్రి సమయానంద్ కూడా గ్రామాలు తిరుగుతూ ప్రజలకు పార్టీ కండువాలు కప్పుతో పార్టీల్లో చేర్చుకుంటున్నారని ఆయా గ్రామాల ప్రజలు తెలుపుతున్నారు. పార్టీల్లో చేరికలతో పాటు ప్రచారాలు సైతం నిర్వహిస్తున్నారని ప్రచారానికి పార్టీలో చేర్చుకోవడానికి రాత్రి పగలు తేడా లేకుండా పోయిందంటూ ఆయా గ్రామాల ప్రజలు చర్చించుకుంటున్నారు. పార్టీలలో కండువాలు కప్పుతో చేర్చుకోవడానికి మా పార్టీకే ఓటు వేయాలంటూ ప్రచారాలు చేసుకోవడం బాగున్నప్పటికీ రాత్రి సమయాలలో పొద్దు పోయాక కూడా ప్రచారాలు నిర్వహించడం పట్ల ఆయా గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి సమయాల్లో ఏం ప్రచారాలు అంటూ ' మునిమాపు మాట మూడు అందాల చేటు' అంటూ గ్రామాల ప్రజలు చేరికలు ప్రచారాల పట్ల గ్రామీణ వాడుక సామెతలు చలోక్తులు మాట్లాడుకుంటూ చర్చించుకుంటున్నారు. రాత్రి పార్టీలో చేరినోడు పొద్దున్నే మరే పార్టీలో చేరుతాడు అంటూ వ్యంగ్యంగా హాస్యాలాడుతున్నారు. ఎన్నికల సమయంలో ప్రచారాలు చేసుకునే రాజకీయ నాయకులు ఎన్నికల నియమావళిని పాటించాలని ఆయా గ్రామాల ప్రజలు యువకులు కోరుతున్నారు. రాత్రి సమయానందు చేరికలు ప్రచారాలు అంటూ గ్రామాలలో తిరగడం వల్ల గ్రామస్తులు మనస్పర్ధలు ఏర్పడి గొడవలు ఆందోళనలు జరిగే కార్యక్రమం ఉంటుందని పలువురు గ్రామాల నాయకులు యువకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి సమయాలలో ఇలాంటి చేరికలు ప్రచారాల కార్యక్రమాన్ని అన్ని పార్టీల వారు గమనించి గ్రామాలలో శాంతియుత వాతావరణం నెలకొనేలా చూడాలని అధికారులు పోలీసులను ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.





కల్వకుర్తిలో బీజేపీకి భారీ షాక్

కల్వకుర్తి టౌన్ : అసెంబ్లీ ఎన్నికలవేళ కల్వకుర్తిలో బీజేపీకి భారీ షాక్ తగిలింది. బీజేపీ సీనియర్ నాయకులు సంతు యాదవ్ దాదాపు 300మంది అనుచరులతో కాంగ్రెస్ అభ్యర్థి, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి సమక్షంలో ఆదివారం కాంగ్రెస్‌లో చేరారు. అంతకుముందు పట్టణంలో వారు భారీర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కసిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్‌పై నమ్మకంతో బీఆర్ఎస్, బీజేపీ పార్టీల నాయకులు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్‌లోకి వస్తున్నారన్నారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా కల్వకుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తానన్నారు. అనంతరం సంతు యాదవ్ మాట్లాడుతూ కసిరెడ్డి నారాయణరెడ్డి ఎమ్మెల్సీగా నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారన్నారు. ఆయన ఎమ్మెల్యేగా ఎన్నికైతే నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి సాధిస్తుందన్నారు. కసిరెడ్డి పై నమ్మకంతోనే కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీ సింగ్, మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, కాంగ్రెస్ నాయకులు సంజీవ్ యాదవ్, శ్రీకాంత్ రెడ్డి, నాని యాదవ్, జమ్ముల శ్రీకాంత్, పడకంటి వెంకటేష్ పాల్గొన్నారు.

అభివృద్ధి సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయి : ఎమ్మెల్యే



కల్వకుర్తి : సీఎం కేసీఆర్ పదేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలే మరోసారి బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయని పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. కల్వకుర్తి మునిసిపాలిటీ పరిధిలోని హనుమాన్ నగర్ కాలనీలో ఆదివారం ఆయన ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. అంతకుముందు మున్సిపల్ చైర్మన్ సత్యం, మాజీ చైర్మన్‌తో కలిసి హనుమాన్ దేవాలయంలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకుల మోసపూరిత మాటలు నమ్మి ప్రజలు మోసపోతే ఆ తర్వాత ఇబ్బందులు తప్పవన్నారు. సీఎం కేసీఆర్ అన్ని వర్గాల సంక్షేమం కోసం ఎంతో కృషి చేశారన్నారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ జనార్దన్ రెడ్డి, కౌన్సిలర్ భోజిరెడ్డి, సైదులు గౌడ్, తాహెర్, రవి, కిషోర్ రెడ్డి, నూనె శ్రీను, మదన మురళి, భగత్ సింగ్, శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

31న అచ్చంపేటకు మంద కృష్ణమాదిగ రాక



ఉప్పునుంతల : మండల కేంద్రంలో ఆదివారం మండల కన్వనర్ ఎడెల్లి ఆంజనేయులు మాదిగ అధ్యక్షతన నిర్వహించిన విలేకరుల సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జి బకరం శ్రీనివాస్ మాదిగ, జిల్లా కో-కన్వనర్ కోయ్యల భారత్ కుమార్ మాదిగ హాజరై మాట్లాడుతూ ఈనెల 31న అచ్చంపేట పట్టణ కేంద్రానికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ రానున్నట్లు తెలిపారు. వచ్చే శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ నవంబర్ 18న విశ్వరూప మహాసభ విజయవంతం చేయాలన్నారు. అచ్చంపేట పట్టణంలో నిర్వహించే జిల్లా స్థాయి సమావేశానికి మందకృష్ణ మాదిగ ముఖ్య అతిథులుగా పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ అమ్రాబాద్ మండల కన్వనర్ బర్కటి రాజు, శ్రీకాంత్, సీనియర్ నాయకులు సుధాకర్, రాజు, మల్లయ్య, వెంకటయ్య, బాలస్వామి పాల్గొన్నారు.

పెద్దపల్లిలో అక్రమ మద్యం స్వాధీనం

తెలకపల్లి : మండల పరిధిలోని పెద్దపల్లి గ్రామంలో ఆదివారం సాయంత్రం అక్రమమద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై ఏ.వసురామ్ నాయక్ తెలిపారు. పెద్దపల్లి గ్రామానికి చెందిన రాములుగౌడ్ తన ఇంటి వద్ద అక్రమ మద్యాన్ని విక్రయిస్తుండగా సమాచారం అందుకున్న పోలీసులు 10 బీరు బాటిళ్లు, 5 ఐబి క్వార్టర్లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

కాంగ్రెస్ ప్రచారం



ఉప్పునుంతల : రాయిచెడ్ గ్రామంలో ఆదివారం కాంగ్రెస్ ఇంటింటా ప్రచారం కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, నేతలు కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ స్కీములకు సంబంధించిన విషయాలను ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులుపాల్గొన్నారు.

కల్వకుర్తిలో కాంగ్రెస్ విజయాన్ని ఎవ్వరూ అడ్డుకోలేరు

- జీడిపల్లి, కురుమిద్ద తాండ, జీడిపల్లి తండాలలో కసిరెడ్డి ప్రచారం

నవతెలంగాణ-కల్వకుర్తి టౌన్

కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలు అభివృద్ధి కోసం మార్పు కోరుకుంటున్నారని, కాంగ్రెస్ విజయాన్ని ఎవరు అడ్డుకోలేరని పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డి అన్నారు. మండలంలోని జీడిపల్లి, కురుమిద్ద తాండ, జీడిపల్లి తండాలలో ఆదివారం ఆయన స్థానిక నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జీడిపల్లి తండాకు చెందిన అధికార పార్టీ సర్పంచ్ శాంతమ్మతో పాటు వార్డు సభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన ప్రజల వద్దకు వెళ్లి కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాల వల్ల ప్రజలకు జరిగే మేలును



వివరించారు. ప్రస్తుతం ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ చేతగాని తనం వల్ల నియోజకవర్గంలో అభివృద్ధి పూర్తిగా కుంటుబడిపోయిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కల్వకుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయాలని ఒకే ఒక్క ఆలోచనతో రాజకీయాలలో చేరానన్నారు. కొంతమంది దుష్టశక్తులు అభివృద్ధి చేయకుండా నన్ను అడ్డుకున్నారన్నారు. కల్వకుర్తి ఎత్తిపోతల ప్రధాన కాలువ పూర్తి చేయించి ఈ ప్రాంతానికి సాగునీరు అందించినట్లు ఆయన గుర్తు చేశారు. అధికార పార్టీ అభ్యర్థిపై ప్రజలు నమ్మకం కోల్పోయి కాంగ్రెస్‌కు అండగా నిలిచేందుకు ముందుకు వస్తున్నారన్నారు. మరోసారి అధికార పార్టీ నాయకుల మాయ మాటలు నమ్మి మోసపోతే నియోజకవర్గం మరో ఐదేళ్లు వెనకబడి పోతుందన్నారు. చైతన్యవంతమైన కల్వకుర్తి ప్రజలు అభివృద్ధి కోసం ఈసారి కాంగ్రెస్‌కు ఓటు వేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన వెంటనే గృహలక్ష్మి పథకం ద్వారా ప్రతి మహిళకు 2500 చెల్లిస్తామని, 500 కే వంటగ్యాస్ సిలిండర్ ఇస్తామని, రెండు లక్షల వరకు రైతు రుణమాఫీ చేస్తామని, నిరుపేద ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు ఇస్తామన్నారు. రైతుబంధు పథకాన్ని 15 లక్షలకు పెంచుతామని తెలిపారు. కార్యక్రమంలో కల్వకుర్తి మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు..



నవతెలంగాణ-ఉప్పునుంతల

మండల పరిధిలోని మామిలపల్లి, దాసర్లపల్లి గ్రామాల్లో ఆదివారం కాంగ్రెస్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నుంచి 130మంది నాయకులు డీసీసీ అధ్యక్షులు, అచ్చంపేట ఎమ్మెల్యే కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ సి.వంశీకృష్ణ, అమ్రాబాద్ జెడ్పిటిసి, సిబియం ట్రస్ట్ చైర్మన్ అనురాధ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో మండల, గ్రామాల నాయకులు యువజన కాంగ్రెస్ విభాగం, కార్యకర్తలు పాల్గొన్నారు.



పదర : మండల పరిధిలోని మారేడు గ్రామంలో ఆదివారం 50మంది బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి డీసీసీ అధ్యక్షులు, అచ్చంపేట ఎమ్మెల్యే కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ సి.వంశీకృష్ణ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు రామలింగ యాదవ్, నాయకులు రాములు, జగపతి, రాజు, వెంకటరామ్, అంజి, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



వంగూరు : మండల పరిధిలోని ఉప్పలపహాడ్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఉపసర్పంచ్ రామస్వామి, వార్డు మెంబర్లు కళావతమ్మ, భాగ్యమ్మ, బొల్లె పద్మ, కాంపల్లి శ్రీను, యువ నాయకులు కలీల్ దాదాపు 100మంది ఎమ్మెల్యే గువ్వల బాలరాజు వైఖరి నచ్చపోవడంతో పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ డీసీసీ అధ్యక్షులు, అచ్చంపేట ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ వంశీకృష్ణ, జడ్పీటీసీ కెవిఎన్.రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పండిత్ రావ్, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌ను ప్రజలే సస్పెండ్ చేస్తారు

- జడ్చర్ల కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి అనిరుద్ రెడ్డి

నవతెలంగాణ-ఊరుకొండ

గ్రామీణ ప్రాంతాల్లో సర్పంచులు అభివృద్ధి పనులు చేయలేదని, అధికారులచే ప్రజా ప్రతినిధులపై ఒత్తిడి తెచ్చి ఎంతోమంది సర్పంచులను సస్పెండ్ చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలే సస్పెండ్ చేస్తారని జడ్చర్ల కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి జనంపల్లి అనిరుద్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని జకినాలపల్లి గ్రామంలో సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి నివాసంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హామీలు తప్ప అమలు చేసింది ఏమీ లేదని విమర్శించారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారన్నారు. జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం సాధించి అధికారంలోకి వస్తుందన్నారు. ప్రజల సమస్యలు పరిష్కరించి ప్రజా సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచి బంగారుమయం చేస్తానని అభయమిచ్చారు. మండలంలోని జకినాలపల్లి సర్పంచ్ తలసాని అనిల్‌రెడ్డి,



జగనాలపల్లి ఎంపీటీసీ బంగారమ్మ శంకర్, ఉప సర్పంచ్ భాస్కర్‌నాయక్, ముచ్చర్లపల్లి సర్పంచ్ వీరెడ్డి పర్వత్ రెడ్డి, రాచాలపల్లి శ్రీధర్‌రెడ్డి, రామ్‌రెడ్డిపల్లి సుజీవన్‌రెడ్డి, పలువురు ప్రజా ప్రతినిధులు, వార్డు సభ్యులు, ఊరుకొండ యువకిశోరం వంగ సంతోష్ రెడ్డిలు స్వచ్ఛందంగా కాంగ్రెస్‌లో చేరారు. విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మండల నాయకులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారు : ఎమ్మెల్యే

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

తెలంగాణ ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పలు సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీలను వీడి బీఆర్ఎస్‌లో చేరుతున్నారని కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని గంట్రావుపల్లి గ్రామంలో విశ్వబ్రాహ్మణులు ప్రసాద ఆచారి, అరవిందఆచారి, కర్ణాకర్ ఆచారి భవాని, శంకరాచారి, వెంకటేశ్వర చారి, రజక వృత్తిదారులు రామచంద్రయ్య, తిరుపతయ్య, శివకుమార్, వెంకటస్వామి, సాయిరాంతో పాటు బీజేపీ నాయకులు, కాంగ్రెస్ నాయకులు మొత్తం 150మంది ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వీరిని ఎమ్మెల్యే సాదరంగా పార్టీలోకి ఆహ్వానించి గులాబీ కండువా కప్పారు. సాతాపూర్ నుంచి 150 మంది, ముష్టిపల్లి నుంచి 50మంది ఎమ్మెల్యే సమక్షంలో పార్టీలో చేరారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గణేష్‌రావు, కొత్తపేట సింగిల్ విండో అధ్యక్షుడు కట్ట రాజేందర్ గౌడ్, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు పి.నాగరాజు, సర్పంచులు శ్రీనివాస్ రెడ్డి, గన్నోజుల సునీత కృష్ణమాచారి, మాజీ జెడ్పిటిసి సింగరా వెంకటయ్య యాదవ్, ఆది సర్పంచ్ జక్కుల నరసింహ,



హర్ష అన్న యువసేన నాయకులు రవి నాయక్, గంట్రావుపల్లి గ్రామ అధ్యక్షులు చీర్ల కృష్ణయ్య, బాబురావు, యువ నాయకులు కట్ట వంశీగౌడ్, గుజ్జుల పరమేష్ గుంటిశేఖర్ పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు ప్రధానం



వంగూరు : దసరా పండుగ పురస్కరించుకుని ఎస్‌బిఎం ఇన్ఫ్రా ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోటీలు నిర్వహించి విజేతలకు ఆదివారం బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా కల్వకుర్తికి చెందిన మొదటి బహు మతి బుల్లెట్ టీంకు, రెండవ బహుమతి రంగాపూర్ స్పోర్ట్స్ క్లబ్ టీముకు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్‌బిఎం ఇన్ఫ్రా సంస్థ వారు మాట్లాడుతూ యువతను అన్ని రంగాలలో ప్రోత్సహించి ముందంజలో ఉండే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. క్రీడలతోపాటు చదువులో రాణించి తల్లిదండ్రులకు సమాజానికి పేరు తేవాలన్నారు.



పూర్వ విద్యార్థుల సమ్మేళనం

కోడేరు : మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. 1998-99 సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థిని విద్యార్థులు అందరూ కలుసుకొని తమ ఆనాడు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు దొరస్వామి, ప్రభాకర్ రెడ్డి, విష్ణు, వీరారెడ్డి, దేవేందర్‌లను ఆహ్వానించి వారికి పూలదండలు వేసి శాలువాతో సన్మానించారు.

జనహృదయనేతకు ఘన సన్మానం..



ఊరుకొండ : కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం జడ్చర్ల నియోజక వర్గం టికెట్ జనంపల్లి అనిరుద్ రెడ్డికి ఇచ్చిన సందర్భంగా టీజేఎస్ తెలంగాణ జన సమితి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానిం చారు. ఆదివారం మండల పరిధిలోని ఊరుకొండపేట అభయాంజనేయ స్వామి దేవాలయానికి విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ జడ్చర్ల అభ్యర్థి జనంపల్లి అనిరుద్ రెడ్డిని తెలంగాణ జన సమితి అసెంబ్లీ ఇన్చార్జి ఆలకుంట వెంకటేష్ ఆధ్వర్యంలో టీజేఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో టీజేఎస్ ముఖ్య నాయకులు ఆలకుంట శంకర్, మాయని అబ్రహం, నవీన్, సత్తయ్య, ఆంజనేయులు, శివ, తిరుపతయ్య శ్రీను పాల్గొన్నారు.

డిసెంబర్ 4న ఛలో ఢిల్లీని జయప్రదం చేయండి : ప్రజా సంఘాలు



నవతెలంగాణ -వనపర్తి

డిసెంబర్ 4న ఢిల్లీలో నిర్వహించనున్న జాతీయ దళిత సమీపంలో జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మేకల ఆంజనేయులు, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు భగత్ పిలుపు నిచ్చారు. జిల్లా కేంద్రంలో సామాజిక కార్మిక సంఘాల జిల్లా సదస్సు ఆదివారం నిర్వహించారు. ఈ సదస్సుకు అధ్యక్షులుగా ఎస్.రాజు, భగత్, రవీందర్ వ్యవహరించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల ఆంజనేయులు, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు గంధం నాగ రాజు, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్రాములు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అజయ్, కేవీపీఎస్ జిల్లా నాయకులు చంద్రశేఖర్ మాట్లాడారు. ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు కల్పించాలని, ఎస్సీ, ఎస్టీలకు ప్రమోషన్లలో రిజర్వేషన్లను అమలు చేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్‌ను దేశవ్యాప్తంగా అమలు పరచాలన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవాలని తదితర డిమాండ్ల సాధనకై డిసెంబర్ 4న జరుప తల పెట్టిన ఛలో ఢిల్లీని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. బీజేపీ నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చాక బిజెపి పాలిత రాష్ట్రాలలో దళితులు గిరిజనులు ఆదివాసీలపై దాడులు అత్యాచారాలు విపరీతంగా పెరిగిపోయాయని ఆందోళన వెలిబుచ్చారు. మహిళల పట్ల గౌరవం లేని బీజేపీ మహిళలను నగ్నంగా తిప్పడం, అత్యాచారాలకు పాల్గొనడం వంటివి ఎన్నో జరిగాయన్నారు. ఇలాంటి ఘటనలు నిత్యం రోజురోజుకు పెరిగి పోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రక్షణ లేకుండా పోయిందని విమర్శించారు. నవంబర్లో మండల సదస్సులు నిర్వహించడంతోపాటు సమస్యల పరిష్కారం కోసం దేశవ్యాప్తంగా ఒక కోటి సంతకాలు సేకరించాలనే లక్ష్యంతో కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. నెల రోజుల పాటు బీజేపీ అనుసరిస్తున్న విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు రౌండ్ టేబుల్ సమావేశాలు సదస్సులు, నిరసనలు చేయాలన్నారు. ఈ జిల్లా సదస్సులో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు గంధం భగత్, రాష్ట్ర కమిటీ సభ్యులు వెంకట్రాములు, డిహెచ్‌పిఎస్ జిల్లా కార్యదర్శి రవీందర్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్ రాజు, ఉపాధ్యక్షులు ఎస్.అజయ్, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యులు గంధం నాగరాజు, ప్రసాదు, ఇజ్రాయిల్, చిరంజీవి, దేవన్న, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ముమ్మరంగా బీఆర్ఎస్ ప్రచారం



నవతెలంగాణ-ఆత్మకూరు

ఆత్మకూరు మండలంతో పాటు వివిధ గ్రామాలలో ఆదివారం బీఆర్ఎస్ పార్టీ ప్రచారం ప్రారంభించింది. ఆత్మకూరు మండల కేంద్రంలో నాలుగో వార్డ్, 10వ వార్డులో గల బీరప్ప ఆలయంలో పూజలు నిర్వహించి తెలంగాణ శాసనసభ ఎన్నికల ప్రచారాన్ని బీఆర్ఎస్ పట్టణ, మండల కమిటీలు ప్రారంభించారు. సందర్భంగా ఇంటికి తిరుగుతూ బీఆర్ఎస్ మేనిఫెస్టోలో పేర్కొన్న విషయాలను తెలియపరుస్తూ చిట్టెం రామ్మోహన్ రెడ్డి అభివృద్ధి చేసిన వివరాలు తెలియజేస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ అధ్యక్షులు రవికుమార్ యాదవ్, మండల నాయకులు మండ్లా రామకృష్ణ, బంగారు భాస్కర్, రమేష్, అనిల్ కుమార్ గౌడ్, గడ్డమీద శ్రీనివాసులు, జానకి రాముడు, గాడి కృష్ణమూర్తి, కిషోర్, సోంబాబు, కరేశీను, నాయకులు పాల్గొన్నారు.

ఖానాపురం గ్రామంలో.. ఆత్మకూరు మున్సిపాలిటీలోని ఒకటో వార్డు కానాపురం గ్రామంలో కౌన్సిలర్ చెన్నయ్య, చంద్రన్న గౌడ్, జీకే రాములు, రాజు, నాయకులతో కలిసి ఇంటికి ప్రచారం నిర్వహించారు.

మూలమల్ల గ్రామంలో.. మూలమల్ల గ్రామంలో ఇంటింటికి తిరిగి బీఆర్ఎస్ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జి.వేణుగోపాల్‌రెడ్డి, గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షులు జి.భీమన్న, ప్రశాంతి రాజు, బీసీ సెల్ నాయకులు ఆనంద్ గౌడ్, మండల కో-ఆప్షన్ సభ్యులు మహమూద్ పాషా, రాజు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రేచింతల గ్రామంలో.. జరిగిన ప్రచార కార్యక్రమంలో గ్రామంలోని రంగనాయకమ్మ దేవాలయంలో పూజలు నిర్వహించి ప్రచారం ప్రారంభించారు. కార్యక్రమంలో రేచింతల పిఎసిఎస్ చైర్మన్ లక్ష్మీకాంత్ రెడ్డి, ఆత్మకూరు ఎంపీపీ బంగారు శ్రీనివాసులు, ఎంపిటిసి అలివేలు భీసన్న, సరోజ రాఘవేందర్, మాజీ సర్పంచ్ మురళీధర్ రావు కుమారుడు లక్ష్మణరావు, గ్రామ అధ్యక్షులు కుమ్మరి వెంకటన్న, నరసింహ, నాగరాజు, సామేల్, పాల్గొన్నారు.

ఓబీసీలు ప్రజాక్షేత్రంలో పనికిరారా

- ప్రదీప్ గౌడ్‌ని ఎంపిక చేయాలని డిమాండ్
- కాంగ్రెస్ నాయకుల నిరసనలు



నవతెలంగాణ-మదనాపురం

ఓబీసీలు ప్రజాక్షేత్రంలో పనికి రారా అని కాంగ్రెస్ ఓబీసీ మండల అధ్యక్షులు ఆవుల రాఘవేంద్ర అన్నారు. మదనాపురం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం నిరసనలు చేపట్టి మాట్లాడారు.30ఏళ్లుగా పార్టీలో ఉంటూ అహర్నిశలు కృషి చేసిన పీసీసీ ప్రధాన కార్యదర్శి కాటం ప్రదీప్ కుమార్ గౌడ్‌కి ప్రతిసారి బంగపాటు కల్పించడం అధిష్టానానికి సరైన పద్ధతి కాదన్నారు. వెంటనే దేవరకద్ర నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మధుసూదన్ రెడ్డిని రద్దు చేసి ప్రదీప్ కుమార్ గౌడ్‌కి టికెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. లేనియెడల కార్యాచరణ చేపట్టి నిర్ణయం తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా ఓబీసీ ఉపాధ్యక్షులు రామచంద్రయ్య, నాయకులు సత్యశీలరెడ్డి, రవీందర్‌రెడ్డి, రాజ్‌కుమార్, అశోక్, అనిల్, చంద్రయ్య, చాకిర్, అక్బర్, పాల్గొన్నారు.

బాధితునికి సెల్‌ఫోన్ అప్పగింత

నవతెలంగాణ-రేవల్లి

గోపాల్‌పేట్ మండలం శాంతినగర్ ఏరియాలో ఈనెల 2న కోరమని ఉదయ్ తన (వివో) ఫోన్ పోయిందని గోపాల్ పేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, సిఈ ఐఆర్ పోర్టల్‌లో వివరాలు నమోదు చేసి పోయిన ఫోన్‌ను గుర్తించి ఆదివారం బాధితునికి ఎస్సై వెంకటేశ్వర్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఎవరైనా తమ సెల్‌ఫోన్ పోగొట్టుకున్న, దొంగతనానికి గురైన అట్టి ఫోన్ వివరాలు సిఈఐఆర్ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలన్నారు. అదేవిధంగా ఎవరికైనా మొబైల్ ఫోన్లు, ఇతర వస్తువులు దొరికితే వాటిని సమీప పోలీస్ స్టేషన్‌లో అప్పగించాలన్నారు.

పార్టోళ్లపైనే కేసులు పెట్టించడం జీఎంఆర్ నైజం

- యూత్ కాంగ్రెస్ నాయకులు శ్రావణ్ కుమార్ రెడ్డి

మదనాపురం : సొంత కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపైనే ఎస్సీ, ఎస్టీ కేసులు పెట్టిస్తూ కులాలను దూషించడమే జీఎంఆర్ నైజమని దేవరకద్ర నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు శ్రావణ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. కొత్తకోటలోని ప్రధాన చౌరస్తాలో నిరసనలు చేపట్టి మాట్లాడారు. అలాంటి వ్యక్తి వచ్చిన నాలుగేళ్లకే కాంగ్రెస్‌లో సీటు ఇస్తే మరి 30ఏండ్ల నుండి పని చేసిన కాటం ప్రదీప్ కుమార్ గౌడ్‌కి ఎమ్మెల్యే అభ్యర్థిగా టికెట్ ఎందుకు ప్రకటించరన్నారు. కేవలం స్వలాభం కోసమే రేవంత్ రెడ్డి ఉనికి చాటు కోవడం కోసం స్వార్థంగా తన అనుచరులకు టికెట్లు కేటాయిస్తూ ఒంటెద్దు పోకడ పోవడం హాస్యాస్పద మన్నారు. సమాజంలో బీసీలు రాజకీయంగా ఎదగకూడదా అని ప్రశ్నించారు. సర్పంచ్ స్థాయి నుండి ఉమ్మడి జిల్లా జడ్పిటిసీల ఫోరం అధ్యక్షులుగా పని చేసిన ప్రదీప్‌ని నిరాశ పరచడం యావత్తు నియోజకవర్గ శ్రేణులను నిండా ముంచినట్లేనని రేవంత్ రెడ్డికి గుర్తు చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ వాళ్ల ఓట్లు వేయకున్న సరే బీఆర్ఎస్ ఓట్లే చాల మల్లుతాయని అన్నటువంటి మధుసూదన్ రెడ్డి వైఖరిపై అదిష్టానం చర్యలు చేపట్టదా అని వాపోయారు. స్వంత పార్టీ వాళ్ళనే టార్గెట్ చేస్తూ పార్టీ దిక్కారానికి దిగజారిన ఆయనపై చర్యలు తీసుకొని ఎమ్మెల్యే అభ్యర్థిత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలా కాని పక్షంలో నమ్ముకున్న కార్యకర్తల కోసం ప్రదీప్ కుమార్ గౌడ్ కూడా సరైన నిర్ణయాన్ని తీసుకోవాలని, లేకపోతే అందరిని వమ్ము చేసిన వారిగా మిగిలిపోతారని గుర్తు చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి రాఘవేంద్ర గౌడ్, పట్టణ అధ్యక్షులు చాంద్ పాషా, మండల ప్రధాన కార్యదర్శి గంగాధర్, ఎస్టీసెల్ మండల అధ్యక్షులు మోహన్ నాయక్, నాయకులు మంగారాయి శివుడు, రాజ్ కుమార్, రవీందర్ రెడ్డి, అశోక్, అనిల్, చాకీర్, చంద్రయ్య, శ్రీను, పాల్గొన్నారు.

భయభ్రాంతులకు గురి కాకుండా ఓటెయ్యాలి

- బలగాలతో ఫ్లాగ్ మార్చ్ చేపట్టిన సిఐ రత్నం

నవతెలంగాణ-మదనాపురం



ప్రజలెవరూ భయభ్రాంతులకు గురి కాకుండా స్వచ్ఛందంగా ఓటును వినియోగించుకోవాలని ఆత్మకూర్ సిఐ రత్నం తెలిపారు. మండలంలో ఆదివారం కేంద్ర బలగాలు, పోలీస్ సిబ్బందితో కలిసి ఫ్లాగ్ మార్చ్ చేపట్టారు. ఈ సందర్భంగా ప్రజలకు పలు అంశాల పై అవగాహన కల్పించారు. ఎన్నికలు జరిగే సమయంలో కొందరు ప్రజల మధ్య పెట్టే మాటలు విని మోసపోవద్దని గుర్తు చేశారు. అలాంటి సమయంలో ఆటంకం కలిగితే పోలీసు లను సంప్రదించాలని సూచించారు. ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ ఎవరి ప్రలోభాలకు గురి కావొద్దని వెల్లడించారు. కార్యక్రమంలో ఎస్సై మురళి, ఐటిబిపి ఇన్స్పెక్టర్ సురేష్, కేంద్ర బలగాలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆల గెలుపుతోనే నియోజకవర్గ అభివృద్ధి

మదనాపురం : తెలంగాణ రాష్ట్రంలో గడిచిన రెండు పర్యాయాలలో దేవరకద్ర నియోజకవర్గాన్ని ఆల వెంకటేశ్వర్ రెడ్డి అభివృద్ధి బాటలో నడిపించారని ఎంపిటిసి కావలి రాములు అన్నారు. ఆదివారం మండలంలోని అజ్జకోలు గ్రామంలో ఆల గెలుపుకోసం ఇంటింటి ప్రచారాన్ని నాయకులతో కలిసి నిర్వహించారు. కేసీఆర్ సంక్షేమ పథకాలతో ప్రజాభివృద్ధి మెండుగా జరిగిందని, మళ్ళీ ఆశీర్వదించి భారీ మెజారిటీతో దేవరకద్ర ఎమ్మెల్యేగా ఆల వెంకటేశ్వర్‌రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. అనంతరం కేసీఆర్ ప్రకటించిన మేనిఫెస్టో పథకాలపై ముమ్మరంగా ప్రచారం చేశారు. కార్యక్రమంలో రైతు కో ఆర్డినేటర్ రాములు గౌడ్, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు కరుణాకర్ రెడ్డి, గ్రామ అధ్యక్షులు శాంత మూర్తి, నాయకులు బోయిని శ్రీను, చింతకాయల శ్రీను, మల్లేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-వెల్దండ

మండల పరిధిలోని పోతేపల్లి గ్రామానికి చెందిన తాండ్ర వెంకటయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. మృతి చెందిన వెంకటయ్య కుటుంబాన్ని పోతేపల్లి గ్రామ బీజేపీ నాయకులు కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాకార్యదర్శి రామస్వామి, మల్లయ్య, రాము, మల్లేష్, వెంకటయ్య, శ్రీకాంత్, అల్లాజి, చిన్నమల్లయ్య కృష్ణ, శివ, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాడుతాం : ఎస్ఎఫ్ఐ



ఆత్మకూరు : అమరచింత మండల పరిధిలోగల ఎస్సీ హాస్టల్‌ను ఆదివారం భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) సంఘం పరిశీలించింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కె.రాఘవ మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాడుతున్న సంఘం ఎస్ఎఫ్ఐ అని విద్యార్థులకు ఎలాంటి సమస్యలు వచ్చిన ఎస్ఎఫ్ఐ సంఘంగా తీసుకురావాలని విద్యార్థులకు కోరారు. విద్యార్థు లకు ఎల్లప్పుడూ అండగా ఎస్ఎఫ్ఐ ఉంటుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు రమేష్, నాయక్ రాకేష్, చరణ్, విజయ్, పాల్గొన్నారు.

బాధితునికి మంత్రి నిరంజన్ రెడ్డి పరామర్శ



వనపర్తి : వనపర్తి జిల్లా చిట్యాల తూర్పు తండా సింగిల్ విండో డైరెక్టర్ భీముడు నాయక్‌కు అనారోగ్యం కారణంగా రెండు కాళ్లను వైద్యులు తీసేశారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి శనివారం రాత్రి జిల్లా కేంద్రంలోని వెంకటసాయి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న భీముడు నాయక్‌ను పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని వైద్యులను మంత్రి అడిగి తెలుసుకున్నారు. సర్పంచ్ భానుప్రకాశ్ రావు, తూర్పు తండా సర్పంచ్ లక్ష్మణ్ నాయక్, మండల యువజన సంఘం అధ్యక్షుడు చిట్యాల రాము మంత్రి వెంట ఉన్నారు.

ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీల ఎన్నిక



ఆత్మకూరు : మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ఎమ్మార్పీఎస్ నూతన కమిటీలను ఎన్నుకున్నారు. రేచింతల గ్రామ అధ్యక్షులుగా బి.మురళి, ఉపాధ్యక్షులుగా బి.రామకృష్ణ, సభ్యులుగా సత్యన్న, శివ రాజు, చిన్నజానయ్యలను ఎన్నుకున్నారు. ఆరెపల్లి గ్రామ అధ్యక్షులుగా లాలూ, ఉపాధ్యక్షులుగా కురుమూర్తి, కార్యదర్శి రాధాకృష్ణ, సభ్యులుగా ప్రవీణ్ కుమార్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ సాధన లక్ష్యంగా ముందుకు వెళుతున్నట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగా నవంబర్ 18న పేరేడ్ గ్రౌండ్లో జరిగే కార్యక్రమానికి లక్షలాదిగా మంది మాదిగలు తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో రాజనగరం రాజేష్, ఎంఆర్పిఎస్ రాష్ట్ర నాయకులు అజ్జ పాగ మాసన్న, మండల నాయకులుకు దండు శ్రీను, రేవల్లి శ్రీను, కట్టెల మిషన్ రాజు, డాక్టర్ కృష్ణ, గాలి పంపు శ్రీనివాసులు, ఆంజనేయులు, మాజీ ఎంపిటిసి దేవరాజు, బాలరాజు పాల్గొన్నారు.

నేడు బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం

ఆత్మకూరు : అమరచింత మండల బీఆర్ఎస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం సోమవారం అమరచింతలోని మారెడ్డి నరేష్‌రెడ్డి వెంచర్లో అనగా (జమ్ములమ్మ గుడి ప్రక్కన హెచ్‌పీ గ్యాస్ పెట్రోల్ పంపు ఎదురుగా) గల ప్రదేశంలో ఉదయం 10:30గంటలకు అమరచింత మండలం, పట్టణ బిఆర్ఎస్ కార్యకర్తల సమావేశం నిర్వహిస్తున్నట్లు మండల అధ్యక్షులు రమేష్ ముదిరాజు, పట్టణ అధ్యక్షులు నర్సింలుగౌడ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పట్టణ, మండల ప్రజా ప్రతినిధులు, డైరెక్టర్లు, నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని కోరారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

నవతెలంగాణ-వెల్దండ

మండల పరిధిలోని కొట్ర గ్రామంలో గౌడ కులస్తుల ఆరాధ్య దైవం కంఠ మహేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి మండల గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మట్ట వెంకటయ్య గౌడ్ ఆదివారం రూ.15వేల విరాళం అందజేశారు. అలాగే కొట్ర గౌడ సంక్షేమ సంఘం నాయకుడు బాదేపల్లి లక్ష్మయ్య గౌడ్ రూ.10వేల విరాళం అందజేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు నాగరాజు గౌడ్, వెంకటయ్య గౌడ్, అల్లజీ గౌడ్, నాగయ్య గౌడ్, సాయిలు గౌడ్, మద్ది అంజయ్య గౌడ్, చిలువేరు వెంకటయ్య గౌడ్, బలరాం గౌడ్, సాయిలు గౌడ్ తదితరులు ఉన్నారు.

బీజేపీ, బీఆర్ఎస్‌లకు బుద్ధి చెప్పాలి

- ఎన్నికల జిమ్మిక్కులను తిప్పికొట్టాలి
- జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాసులు



నవతెలంగాణ - కోడేరు

బీజేపీ, బీఆర్ఎస్‌లు ఆడుతున్న కుయుక్తులను ప్రజలు తిప్పి కొట్టి ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్‌లకు బుద్ధి చెప్పాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాసులు అన్నారు. ఆదివారం మండలంలోని సింగయిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన సీపీఐ (ఎం) పార్టీ సభ్యుల కుటుంబాల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత ఎన్నికల్లో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తామని హామీ ఇచ్చి మోసం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాధనాన్ని, కార్మికుల, కర్షకుల కష్టాన్ని దోచి కార్పొరేట్లకు కట్టబెడుతోందన్నారు. ఒకే దేశం..ఒకే మతం పేరుతో దేశంలో మతోన్మాదం పెరిగిపోయి రోజు రోజుకి అల్లర్లు పెరుగుతున్నాయని అన్నారు. బీజేపీ ప్రభుత్వం మూడు రైతు వ్యతిరేక చట్టాలను ప్రవేశపెట్టడంతో వీటిని రైతు సంఘాలు తిప్పి కొట్టాయని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. బీజేపీ ప్రభుత్వం అన్ని ప్రభుత్వ రంగ సంస్థలను చేజిక్కించుకొని ప్రైవేటీకరణకు పాల్పడుతోందన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వ తీరు కూడా ప్రజలను మభ్యపెట్టడమే తప్పా చేసేదేమీ లేదన్నారు. సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పీ.నరసింహ, గద్వాల జిల్లా కార్యదర్శి వెంకటస్వామి మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం గత ఎన్నికల్లో లక్ష రుణమాఫీ అని చెప్పి ఇప్పుడు అసంపూర్తిగా రుణమాఫీ చేసిందన్నారు. అలాగే నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి పేరుతో నిరుద్యోగులను మోసం చేసిందని వాపోయారు. ఇచ్చిన నోటిఫికేషన్లు ఏ ఒక్కటి కూడా సక్రమంగా నిర్వహించకుండా పబ్బం గడిపి నిరుద్యోగులను నట్టేట ముంచిందన్నారు. తొమ్మిదేళ్లుగా బీఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్‌ల పేరుతో నిరుపేదలను మోసం చేసి రెండు దఫాలుగా పాలించి మళ్లీ అదే మేనిఫెస్టోతో ప్రజల్లోకి రావడాన్నీ ప్రజలు ఖండించాలన్నారు. ఓట్లు రాబట్టేందుకు దళిత బంధు, బీసీ బందు పేరుతో ప్రజలను అయోమయానికి గురిచేస్తోందన్నారు. ఈ ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్‌లకు ప్రజలు తమ ఓటుతో తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు ఆర్. రాంరెడ్డి, జన విజ్ఞాన వేదిక నాగర్ కర్నూల్ జిల్లా నాయకులు మద్దిలేటి, సీఐటీయూ జడ్చర్ల డివిజన్ నాయకులు కృష్ణయ్య, కేవీపీఎస్ పానగల్ మండల కార్యదర్శి చంద్ర శేఖర్, రైతు సంఘం మండల కార్యదర్శి రమేష్, ఈ. రాజు, గ్రామ కార్యదర్శి ఈశ్వర్, గ్రామ కమిటీ సభ్యులు శ్రీను,తిరుపతయ్య, భగవంతు, ఎల్ల స్వామి, సింగోటి, స్వామి తదితరులు పాల్గొన్నారు.

పాలస్తీనపై దాడులు ఆపాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి వీవీ నరసింహ



గట్టు : పాలస్తీనపై ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధ దమన కాండను నిలిపివేసి, శాంతిని నెలకోల్పాలని దేశవ్యాప్తంగా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పాలస్తీనకు సంఘీభావ ర్యాలీలో భాగంగా గట్టు బస్టాండ్ వద్ద సీఐటీయూ కార్మిక సంఘం, ఐద్వా మహిళ సంఘం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ గత 20 రోజుల నుంచి పాలస్తీన గాజ ప్రాంతంపై ఇజ్రాయిల్ వైమానిక దాడులు చేయడంతో అమాయక ప్రజలు దాదాపు 6000 మంది మృతి చెందారని అన్నారు. అందులో ముక్కుపచ్చలారని చిన్నారుల సైతం మరణించడంతో పాటు వేలాదిమంది క్షతగాత్రులు అయ్యారన్నారు. వేలాది భవనాలు నీలమట్టమై గాజా ప్రాంతంలో వైద్య సదుపాయాలు లేక తినడానికి తిండి లేక ప్రజలు దీనస్థితిలో ఉన్నారన్నారు. దీనిని ఖండిస్తూ ఇప్పటికే ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాలు సంఘీభావం తెలుపుతున్నాయన్నారు. తక్షణమే యుద్ధాన్ని నిలిపి శాంతి నెలకొల్పే విధంగా చర్యలు చేపట్టే విధంగా సంఘీభావం తెలపాలన్నారు. లేకుంటే భవిష్యత్‌లో ఇజ్రాయిల్ ప్రపంచ దేశాల నుంచి ప్రతిఘటన ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి. నర్మద , స్వామి , నాగేంద్రం, నర్సింహా, శాంతన, ఎస్సు, స్వామి, గోవిందు, బల్ల రాముడు, జగన్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యం

- ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి



నవతెలంగణ - ధరూర్

కేసీఆర్‌తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం అని ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం సాయంత్రం గద్వాల నియోజకవర్గం కేటీ దొడ్డి మండలంలోని ఇర్కిచేడు , ఇర్కిచేడు తండాలలో ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి గ్రామాలలో పర్యటించి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ అధినేత సీఎం కేసీఆర్ బలపరిచిన, గద్వాల అభ్యర్థి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డిని ఆదరించాలని కోరారు. ప్రపంచ దేశాలు తెలంగాణ వైపు చూస్తున్నాయని, బీజేపీ, కాంగ్రెస్‌లు పాలించే ప్రాంతాలలో లేని పథకాలు ఈ తొమ్మిదేళ్లలో తెలంగాణ రాష్ట్రంలో అమలు కావడం జరుగుతుందన్నారు. పార్టీలకు అతీతంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజల సంక్షేమానికి అనేక పథకాలను ప్రవేశపెట్టి నేరుగా లబ్ధి పొందే విధంగా కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తుందన్నారు. నవంబర్ 30న జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో సీఎం కేసీఆర్‌ని, గద్వాల ఎమ్మెల్యేగా బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా నిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

- ఎస్పీ యోగేష్ గౌతమ్



నారాయణపేటటౌన్ : సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరగాళ్లు చూపే మోసపూరిత ఆశలకు గురికారాదని ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రస్తుతం అనేక రకాలుగా సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసం చేయడం జరుగుతుందని, అవి కొంత మంది పై స్థాయి అధికారుల ఫోటోలను వాట్సప్ డీపీలుగా మార్చుకొని కిందిస్థాయి ఉద్యోగులను డబ్బులు పంపమని వాట్సప్ మెసేజ్‌లు చేయడాన్ని ఎవరూ నమ్మొద్దని తెలిపారు. ఆన్లైన్ లోన్స్ యాప్లను మీ ఫోన్‌లో డౌన్లోడ్ చేసినప్పుడు మీ ఫోన్లో ఉన్న అన్ని ఫోన్ నెంబర్లు ఫోటోలు, మీ వ్యక్తిగత వివరాలు యాప్ వారు మీ అనుమతి లేకుండా తీసుకుంటారని, తర్వాత మీరు తీసుకున్న లోన్ తిరిగి కట్టిన ఎక్కువ డబ్బులు కట్టమని ఆ వివరాలతో వేధింపులకు గురి చేస్తారన్నారు. ఆన్లైన్‌లోన్ ఆప్స్ ద్వారా లోన్స్ తీసుకోరాదని సూచించారు. ఇలాంటి సంఘటనలపై కుటుంబ సభ్యులకు, స్నేహితులకు చెప్పాలని, 1930 కి లేదా డయల్ 100 కి కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. కస్టమర్ కేర్ నెంబర్ సంబంధిత వెబ్సైట్ నుంచి మాత్రమే తీసుకోవాలన్నారు. లాటరీ కూపన్‌లో నమోదు చేసే ఫోన్ నెంబరు, మెయిల్ ఐడీ వంటి వ్యక్తిగత వివరాలు సైబర్ నేరగాళ్ల చేతికి చేరే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

రాజ్యాంగాన్ని మార్చాలన్న నిర్ణయాన్ని.. ఉపసంహరించుకోవాలి

- రాష్ట్ర ఉపాధ్యక్షులు బోపని పద్మ



నవ తెలంగాణ- కందనూలు

రాజ్యాంగాన్ని మార్చాలన్న నిర్ణయాన్ని కేంద్రప్రభుత్వం ఉపసంహరించుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బోపని పద్మ అన్నారు.ఆదివారం నాగర్‌కర్నూలు జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో కేవీపీఎస్, డీహెచ్‌పీఎస్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో దళిత సమ్మిటి జిల్లా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మాట్లాడుతూ 76 ఏళ్ల స్వాతంత్ర భారత దేశంలో నేటికీ దళితులు అంటరానితనం, కులవివక్ష, దాడులు, హత్యలు అత్యాచారాలకు గురవు తూనే ఉన్నారని, కేంద్రంలో మతోన్మాద, మనువాద బీజేపీ ప్రభుత్వం నేటికి దళితులను భూమికి, విద్యకు, వైద్యానికి, సంపదకు దూరం చేస్తున్నారని విమర్శిం చారు. దళిత సమ్మిట్‌లో భాగంగా కేవీపీఎస్ డీహెచ్పి ఎస్ ఏఐఏడబ్ల్యూయు, బీకేఎంయూ సంఘాల ఆధ్వర్య ంలో రాజ్యాంగం, రిజర్వేషన్లు, ప్రభుత్వ రంగ సంస్థల రక్షణ, ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలని, దళితులపై జరుగుతున్న దాడులు, అత్యాచారాలు, హత్యలు అరికట్టి, దేశవ్యాప్తంగా ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలనే డిమాండ్ల సాధన కోసం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి ఇవ్వడానికి బీజేపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి కులవివక్షతను పెంచి పోషిస్తూ ప్రభుత్వ రంగ సమస్యలను ప్రైవేటుపరం చేస్తూ విద్యా, ఉపాధి, అవకాశాల్లో రిజర్వేషన్లు అమలు చేయడం లేదని విమర్శించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెద్ద ఎత్తున ప్రైవేటు రంగాన్ని అమలు చేస్తూ ఆ రంగాల్లో రిజర్వేషన్లు అమలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో, రాష్ట్రంలో వేలాది ఎస్సీ ఎస్టీ బ్యాక్లాగ్ పోస్టులు ఖాళీగా ఉన్న ఎందుకు భర్తీ చేయడం లేదని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో మూడున్నర లక్షల కుటుంబాలకు సెంట్ భూమి లేదని చెప్పిన ఈ ప్రభుత్వం కేవలం 6000 కుటుంబాలకు పనికిరాని భూమిని పంపిణీ చేసి చేతులు దులుపుకున్నదని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సబ్ ప్లాన్ చట్టం ఉన్న దాన్ని అమలు చేయడం లేదన్నారు. కేసీఆర్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎస్సీ కార్పొరేషన్, సోషల్ వెల్ఫేర్ రంగాలను నిర్వీర్యం చేసిందని పేర్కొన్నారు. భారత రాజ్యాంగంలో దళితులకు, గిరిజనులకు అనేక హక్కులు, చట్టాలు కల్పించారని, వాటిని లేకుండా చేయడానికి భారత రాజ్యాంగాన్ని మార్చాలనే కుట్ర బీజేపీ చేస్తుందని ఆరోపించారు. ఇప్పటికైనా దళితులపై జరుగుతున్న దాడులు, కుల వివక్షతను అరికట్టాల్సిన అవసరం ఉందని, రాష్ట్రంలో జస్టిస్ పున్నయ్య జీవోలను అమలు చేసి భూమిలేని ప్రతి దళిత కుటుంబానికి మూడెకరాల భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు. దేశంలో దళితుల సమస్యల పరిష్కారం కోసం దేశవ్యాప్తంగా ఎస్సీ , ఎస్టీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలని, కులాంతర వివాహాలు చేసుకుంటున్నా జంటలకు రక్షణ కల్పించడానికి ప్రత్యేకమైన చట్టం తీసుకురావాలని, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని, ఉపాధి హామీ చట్ట పరిరక్షణ కోసం డిసెంబర్ 4న నిర్వహిస్తున్న చలో ఢిల్లీ కార్యక్రమంలో దళితులు వేలాదిగా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చా రు. ఈ సమావేశంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న, డీహెచ్‌పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీపతి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు చింత ఆంజనేయులు, కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు సులిగిరి హనుమంతు, శివకృష్ణ, సురేస్, సత్యానా రా యణ, చింత శివకుమార్ బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కి పూర్వ వైభవం తీసుకువస్తా

- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి జనంపల్లి అనిరుద్‌రెడ్డి

ఊరుకొండ : కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకొచ్చేలా తన వంతు కృషి చేస్తానని..కాంగ్రెస్ పార్టీ గెలుపేలక్ష్యంగా పనిచేస్తానని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి , టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జనంపల్లి అనిరుద్ రెడ్డి అన్నారు. ఆదివారం ఊరుకొడ మండల కేంద్రంలోని ఊరుకొండ పేట అభయాంజనేయ స్వామి దేవాలయానికి విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తనపై నమ్మకం ఉంచి జడ్చర్ల అసెంబ్లీ టికెట్ ఇచ్చినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానని. పార్టీ నాయకులను కార్యకర్తలను, అభిమానులను ఏకతాటి పైకి తీసుకువచ్చి ప్రజలతో కలిసి పార్టీని బలోపేతం చేస్తానన్నారు. అంతకుముందు ఊరుకొండ బస్టాండ్ ఆవరణకు విచ్చేసిన జనంపల్లి అనిల్ రెడ్డికి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మండల ప్రజలు బ్రహ్మ రథం పట్టారు. ఈ సందర్భంగా బాణసంచా కాల్చారు. కార్యక్ర మం లో కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

